సూర్య దినపత్రిక
www.suryaa.com
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
గురువారం | 30 | జనవరి | 2025 | పేజీలు : 19



## ప్రజా సమస్యల పరిష్కారంలో మీడియా పాత్ర కీలకం

ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధి సూర్య దినపత్రిక

వర్ధన్నపేట ఎస్ఐ మెరుగు రాజు



2 లో

సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణ పనులను

# వేగవంతం చేయాలి

రాష్ట్ర ఆర్ అండ్ బీ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్

2 లో



## వరంగల్‌లో ఉగ్ర కదలికలు

శివనగర్ అండర్ బ్రిడ్జి వద్ద బిర్యానీ సెంటర్ నడుపుతున్న జక్రియా

పాకిస్తాన్ ఉగ్రవాదులతో జక్రియాకు సంబంధాలు?

చెన్నై ఎయిర్ పోర్ట్ లో గుర్తించిన పోలీసులు

పోలీసుల అదుపులో జక్రియ

4 లో



# మోగిన నగారా

## ఎమ్మెల్సీ వేడి షురూ

- ఎన్నికల నోటిఫికేషన్ విడుదల
- ఎన్నికల కోడ్ అమలు
- ఫిబ్రవరి మూడో తేదిన నోటిఫికేషన్
- ఫిబ్రవరి 27న పోలింగ్
- మార్చి 3న ఓట్ల లెక్కింపు
- ఉపాధ్యాయ ఎమ్మెల్సీ బరిలో ఓరుగల్లు వాసులు
- పెరిగిన ఓటర్లు, పోలింగ్ కేంద్రాల సంఖ్య

సూర్య బ్యూరో ఉమ్మడి వ రంగల్ , జనవరి 28, మేజర్ న్యూస్ సూర్య: నల్లగొండ- ఖమ్మం-వరంగల్ శాసన మండలి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ విడుదలైంది. ఎమ్మెల్సీ ఎన్నిక ఫిబ్రవరి 3 వ తేదిన నోటిఫికేషన్ విడుదల కానుంది. ఆదే రోజు నుంచి నామినేషన్లు స్వీకరిస్తారు. కాగా ఫిబ్రవరి 27న పోలింగ్ నిర్వహించిమార్చి 3న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను వెల్లడించనున్నారు. ఈ నేపథ్యంలో వరంగల్, నల్లగొండ, ఖమ్మం శాసన మండలి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల సందడి మొదలైంది.

### తక్షనమే ఎన్నికల కోడ్...

వరంగల్, నల్లగొండ, ఖమ్మం శాసన మండలి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కావడంతో తక్షనమే ఎన్నికల కోడ్ అమలులోకి

మిగతా 2లో..

65.8 కోట్ల అభివృద్ధి పనులకు

# కౌన్సిల్ ఆమోదం

వాడి వేడిగా వరంగల్ బల్దియా కౌన్సిల్ సమావేశం

23 ఎజెండా అంశాల అభివృద్ధి పనులకు బల్దియా కౌన్సిల్ ఆమోదం

ఎక్స్ అఫిషియో సభ్యురాలిగా ప్రమాణ స్వీకారం చేసిన ఎంపి డాక్టర్ కడియం కావ్య

బల్దియా పరిధి లోని పేద రైతు కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ రైతు భరోసా అమలుకు కౌన్సిల్ ఏకగ్రీవ తీర్మానం

7 లో










# సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

**రాష్ట్ర ఆర్ అండ్ బీ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్**

హనుమకొండ ,జనవరి 29 ,మేజర్ న్యూస్ సూర్య:వరంగల్ జిల్లా లో నిర్మాణం అవుతున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిన నిర్మాణ పనులను వేగవంతం చేయాలని రాష్ట్ర ఆర్ అండ్ బీ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించేందుకు వచ్చిన ఆయనను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పూల మొక్కతో స్వాగతం పలికారు. అనంతరం కలెక్టర్ తో కలిసి నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. నిర్మాణంలో ఉన్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణంపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. 2021లో చేపట్టిన భవన నిర్మాణ పనులు ప్రస్తుతం ఏ దశలో ఉన్నాయో, ఇంకా ఏ ఏ పనులు పెండింగ్ లో ఉన్నాయో సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.56 ఎకరాలల్లో 24 అంతస్తులతో నిర్మాణంలో ఉన్న భవన నిర్మాణ పనులను పకడ్బందీగా చేపట్టాలని ఆదేశించారు. అనంతరం భద్రకాళి అమ్మవారిని దర్శిం చుకుని ప్రత్యేక పూజలు నిర్వహించడమైనది కార్యక్రమానికి ఆర్ అండ్ బి ఎస్ఈ రాజేశ్వరరావు, సీఈ నాగేంద్రనాథ్, డిఈ జితేందర్ రెడ్డి సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# మోగిన నగారా

మొదటి పేజీ తరువాయి..

రానుంది నోటిఫికేషన్ విడుదల ఫిబ్రవరి3 , నామినేషన్ల దాఖలుకు చివరి తేది ఫిబ్రవరి 10, నామినేషన్ల పరిశీలన ఫిబ్రవరి 11, నామినేషన్ల ఉప సంహరణ కు చివరి తేది ఫిబ్రవరి 13, పోలింగ్ ఫిబ్రవరి 27, ఓట్ల లెక్కింపు మార్చి 3 ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ విడుదల చేసింది.

## ఎమ్మెల్సీ వేడి షురూ....

స్థానిక సంస్థల ఎన్నికల విషయమై చర్చ నడుస్తున్న నేపథ్యంలో ఎన్నికల కమిషన్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. దీంతో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల వేడి షురూ అయింది. మార్చి 29వ తేదితో వరంగల్, నల్లగొండ, ఖమ్మం ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి పదవీకాలం పూర్తి కానుంది. దీంతో ఎన్నికల కమిషన్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికకు కావాల్సిన ఏర్పాట్లను ఇప్పటికే పూర్తి చేసింది. డిసెంబర్ 31న తుది ఓటరు జాబితా ను ప్రకటించింది. మొత్తం 24905 మంది ఓటర్లుగా తమ పేరును నమోదు చేసుకున్నారు. ఎన్నికల కమిషన్ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయడంతో ఎమ్మెల్సీ ఎన్నికల్లో తలపడేందుకు ఉపాధ్యాయ సంఘా లు సన్నద్ధం అవుతున్నా యి. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అయినప్పటికి వీటిలో ఆయా రాజకీయ పార్టీలే కీలక పాత్ర పోషిస్తున్నాయి. అయితే ఎమ్మె ల్సీ ఎన్నికల్లో తలపడేందుకు ఉపాధ్యా య సంఘాలు సైతం సై అంటు న్నాయి.

## ఎమ్మెల్సీ వేడి షురూ

సుమారు 55 కు పైగా ఉపాధ్యాయ సంఘాలు ఉన్నప్పటికి ప్రధా నంగా టీజీ యూటీఎఫ్, పీఆర్ టీయూ, తపస్ మధ్య పోటీ నెలకొననుంది. 2019 మార్చిలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో పీఆరటియూ అభ్యర్థి పూల రవీందర్ పై టీజీ యూటిఎఫ్ అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డి విజయం సాధించారు. ఈ సారి పక్కాగా ఎమ్మెల్సీ సీటు దక్కించుకోవాలని రాజకీయ పార్టీలతో పాటు ఉపాధ్యాయ సంఘాలు పోటీ పడుతున్నాయి.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ బరిలో ఓరుగల్లు వాసులు...

ఉపాధ్యాయ బరిలో ఓరుగల్లు వాసులు సిద్ధం అవుతున్నారు. ముఖ్యంగా ఉమ్మడి జిల్లా అభ్యర్థుల మధ్యే ప్రధాన పోటీ ఉండే అవకాశాలు ఉన్నయనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి. బిజేపి నుండి పులి సరోత్తం రెడ్డి , పిఆర్టియూ టీఎస్ నుండి పింగిళి శ్రీపాల్ రెడ్డి, టిఎస్పిఎస్ఈయూ నుంచి డాక్టర్ కొలిపాక వెంకటస్వామి, గవర్నమెంట్ టీచర్స్ అసోసియేషన్ నుంచి దుర్గం రవి, స్వతంత్ర అభ్యర్థులుగా కుడా మాజీ చైర్మన్ సుందర్ రాజ్ లు పోటీకి సిద్ధం అవుతున్నారు.

# విలువలకు నిలువెత్తు ప్రతిరూపం నేటి దినపత్రిక సూర్య

## సూర్య దినపత్రిక డైరీ క్యాలెండర్ ఆవిష్కరించిన ఐసిడిఎస్ సిడిపిఓ డోబెర ఐసిడిఎస్ సిడిపిఓ సూపర్ వైజర్ లలిత





వర్ధన్నపేట.జనవరి29(మేజర్ న్యూస్ సూర్య); వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలోని ఐసిడిఎస్ ఆధ్వర్యంలో సూర్య దినపత్రిక డైరీని క్యాలెండర్ ఆవి ష్కరించిన ఐసిడిఎస్ సిడిపిఓ డోబెర ఐసిడిఎస్ సిడిపిఓ సూపర్ వైజర్ లలిత ఆవిష్కరించారు. ఈ సందర్బంగా సిడిపిఓ డోబెర మాట్లాడుతూ సమాజానికి ప్రభుత్వానికి వారధిగా ఉండాలి సమాజానికి ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పత్రికలు ముఖ్య పాత్ర పోషిస్తాయి ఆని సమాచారాన్ని అందించే పత్రికల్లో సూర్య పత్రిక ముందు వరుసలో ఉందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో పత్రిక విలేఖరులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారంలో మీడియా పాత్ర కీలకం



## ప్రజలకు,ప్రభుత్వానికి మధ్య వారధి సూర్య దినపత్రిక

## వర్ధన్నపేట ఎస్ఐ మెరుగు రాజు

## సూర్య దినపత్రిక క్యాలెండర్ డైరీ ఆవిష్కరణలో పాల్గొన్న ఎస్ఐ

వర్ధన్నపేట, 29 జనవరి(మేజర్ న్యూస్ సూర్య): నిత్యం ప్రజా సమస్యలు ప్రభుత్వానికి చేరవేస్తూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న సూర్య జాతీయ తెలుగు దినపత్రిక ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోవా లని వర్ధన్నపేట ఎస్ఐ రాజు అన్నారు.బుధవారం వర్ధన్నపేట పోలీస్ స్టేషన్ కార్యాలయంలో వర్ధన్నపేట ఎస్ఐ రాజు చేతుల మీదుగా సూర్య జాతీయ తెలుగు దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ 20125 ను డైరీని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ సూర్య దినపత్రిక వార్తలను ఎప్పటికప్పుడు చేరవేస్తూ ప్రజా సమస్యలు వెలికి తీస్తూ సమస్యల పరిష్కారం కోసం పని చేస్తుందన్నారు.ఈ పత్రిక రానున్న రోజుల్లో ప్రజల మద్దతు మరింతగా కూడగట్టుకొని ప్రభుత్వం,ప్రజలు హర్షించేలా పని చేయాలని సూచించారు.ఈ



కార్యక్రమం లో వర్ధన్నపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఐత ప్రవీణ్ పత్రిక మిత్రులు స్థానిక పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు బాలకిషోర్ రెడ్డి ఆర్థిక సాయం



గీసుగొండ జనవరి29 మేజర్ న్యూస్ (సూర్య)మండలంలోని కోనయమాకుల గ్రామంలో ఇటీవల బ్రెయిన్ ట్యూమర్ తో మరణించిన నజీమా బేగం, అనారోగ్యంతో మృతి చెందిన ఎండి ఇస్మాయిల్ మృతుల కుటుంబాలకు ప్రజా సేవకులు అల్లం బాలకిషోర్ రెడ్డి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ ఆర్థిక సహాయం చేశారు.ఈ కార్యక్రమంలో అల్లం మర్రెడ్డి, వీరగోని రాజకుమార్,పొగాకు బిక్షపతి,ఇనుముల ప్రభాకర్,దౌడు రాజేష్, మీసాల రాజకుమార్,డుక్కిరే రమేష్,డోలే రాజు, బింబిరి రాజు,శిరిష బాబురావు,ఎండి షరీఫ్,ఎండి సోనీ,ఎండి జుజ్జు బాయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థికసాయం అందచేసిన బీజేపీ రాష్ట్ర నాయకులు డా.కాళి ప్రసాద్



గీసుగొండ జనవరి 29 మేజర్ న్యూస్ (సూర్య)16వ డివిజన్ ధర్మారం కు చెందిన చాగంటి భద్రయ్య ఇల్లు ప్రమాదవశాత్తూ విద్యుత్ షాక్ గురికాగ విషయం తెలుసుకున్న పరకాల నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే,బిజెపి రాష్ట్ర నాయకులు డా.పగడాల కాళీ ప్రసాద్ భద్రయ్య కుటుంబాన్ని పరమర్శించి ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో 16వ డివిజన్ అధ్యక్షురాలు ప్రసన్న రాంప్రసాద్, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ గట్టి కొప్పుల రాంబాబు,సీనియర్ నాయకులు కుమారస్వామి,సుంకరి రాజు తదితరులు పాల్గొన్నారు.

# పురోహితుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



గీసుగొండ జనవరి29 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని రాంపురం గ్రామానికి చెందిన పాకాల ప్రభాకర శర్మ కు సతీవియోగం కావడంతో వారి కుటుంబాన్ని మండలకేంద్రానికి చెందిన రిటైర్డ్ స్టేట్ బ్యాంక్ మేనేజర్ పెగళ్ళపాటి లక్ష్మీనారాయణ పరామర్శించి రూ.5వేలు ఆర్థిక సహాయం చేశారు.అలాగే గీసుగొండకు చెందిన ఎన్నారై సైంటిస్ట్ డా.పసునూటి కళ్యాణ్ రూ.5వేలు ఆర్థికసహాయాన్ని పంపించారు.ఈ కార్యక్రమంలో ముల్క సత్యనారాయణ,కత్తి వెంకటేశ్వర్లు,మరియు చాపర్తి రాజుమొగిలి పాల్గొన్నారు.

# పదిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి



## విద్యార్థులు కష్టపడి చదివితేనే ఉజ్వల భవిష్యత్తు

## ఎస్ఐ రేఖ అశోక్

గణపురం రూరల్, జనవరి 29 మేజర్ న్యూస్ సూర్య: కష్టపడి చదివి పదవ తరగతిలో వందశాతం ఉత్తీర్ణత సాధించాలని విద్యార్థులు కష్టపడి చదివితేనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని గణపురం ఎస్ఐ రేఖ అశోక్ అన్నారు. తెలంగాణ నార్కోటిక్ బ్యూరో ఎస్పీ పోతరాజు సాయి చైతన్య ఐపీఎస్ జన్మదినం సందర్భంగా కోట గుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం కస్తూర్బా గాంధీ, ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాలల్లో 50 మంది విద్యార్థులకు ప్యాడ్ లు, పెన్నులు ఇతర సామాగ్రిని ఎస్ఐ రేఖ అశోక్ చేతుల మీదుగా అందజేశారు. అనంతరం విద్యార్థుల సమక్షంలో కేక్ కట్





చేసి స్వీట్లు పంపిణీ అనంతరం సాయి చైతన్య జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎస్ఐ మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో ఉత్తీర్ణత శాతం పెరగాలని అందుకు విద్యార్థులు కష్టపడి చదవాలని ఈ సందర్భంగా సూచించారు. పదో తరగతి పరీక్షల్లో ఎలాంటి ఒత్తిడి లేకుండా పరీక్షలు రాసెందుకు సన్నద్ధం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కస్తూర్బా గాంధీ పాఠశాల ఎస్ఓ లావణ్య, ఉన్నత పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు కే. భరత్ కుమార్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు దూలం కుమారస్వామి గౌడ్, కోటగుళ్లు పరిరక్షణ కమిటీ సభ్యుల బృందం పాల్గొన్నారు.

# మొగుళ్ళపల్లి పీహెచ్ సీని సందర్శించిన కేంద్ర బృందం



మొగుళ్ళ పల్లి జనవరి 29 మేజర్ న్యూస్ (సూర్య): మొగుళ్ళపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రా తో పాటు రంగాపూర్ ఉప కేంద్రాన్ని కేంద్ర బృందం డాక్టర్ శ్రవణకుమార్, డాక్టర్ రాజ్ కుమార్ ( పాపులేషన్ రీసెర్చ్ సెంటర్ బృందం ) సందర్శించారు.ఈ సందర్భంగా ఆసుపత్రిలో రోగులకు అందిస్తున్న సేవలు మందులు కల్పిస్తున్న వసతులపై, గర్భిణీలు, బాలింతలు వారికి అందే సేవలు గూర్చి వైద్య అధికారిని డాక్టర్ నాగరాణి, వాణి ని మరియు ఏఎన్ఎం, ఆశాలను అడిగి తెలుసుకున్నారు.ఈ బృందం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉపకేంద్రం లపై చేసిన అధ్యాయాన్ని కేంద్రానికి సమర్పిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర బృందం పాపులేషన్ రీసెర్చ్ సెంటర్ వైద్యులు డాక్టర్ రాజ్ కుమార్, శ్రావణ కుమార్, జిల్లా డి పి ఓ చిరంజీవి, డి డి ఎం మధుబాబు, డాక్టర్ సంధ్య ,సూపర్వైజర్ సునీత, జమున, సిబ్బంది ఆశలు పాల్గొన్నారు.



# కృష్ణవేణి టాలెంట్ స్కూల్ పై చర్య తీసుకోవాలి

## ఏఐఎస్ఎఫ్, యూత్ కాంగ్రెస్ డిమాండ్

స్టేషన్ ఘనపూర్, జనవరి29,మేజర్ న్యూస్(సూర్య):జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా నిర్వహిస్తున్నారని పాఠశాల యాజమాన్యం పై చర్య తీసుకోవాలని యూత్ కాంగ్రెస్,ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మండల విద్యా అధికారి కొమురయ్యను కలిసి బుధవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి, ఏఐఎస్ ఎఫ్ జిల్లా కన్వీనర్ షేక్ జానీబాబా, ఎండీ యునస్ మాట్లాడుతూ మండల కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ యాజమాన్యం పాఠశాల కనీస వసతులు లేకుండా నిర్వహిస్తున్నారని కబోర్డులతో నిర్మించిన క్లాస్ రూమ్ లు కనీస విద్యార్హతలు లేని వారిని ఉపాధ్యాయులుగా నియమించి పాఠాలు బోధిస్తున్నారని తెలిపారు. పాఠశాలలో ఫైర్ సేఫ్టీ కూడా లేదని వేలాది రూపాయలు ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థులకు కనీస వసతులు కల్పించడం లేదని ఆరోపించారు. ఇదేంటని యాజమాన్యాన్ని ప్రశ్నించిన విద్యార్థుల తల్లిదండ్రులను దబాయిస్తున్నారన్నారు.అలాగే విద్యార్థి సంఘాలు ప్రశ్నిస్తే పోలీస్ కేసులు నమోదు చేస్తామని బెదిరిస్తున్నారని అన్నారు.ఈ విషయంపై సంబంధిత ఎంఈవో వెంటనే స్పందించి స్కూలు యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్యుఐ మండల నాయకులు నీల మహేష్, సృజన్, తదితరులు పాల్గొన్నారు.

# త్వరితగతిన గ్రంథాలయ భవనాన్ని అందుబాటులోకి తేవాలి

## పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి సూర్య ప్రతినిధి జనవరి 29 మేజర్ న్యూస్: త్వరితగతిన జిల్లా కేంద్రంలోని గ్రంధాలయ భవనాన్ని అందుబాటులోకి తేవాలని పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు.జిల్లా కేంద్రంలో నిర్మాణంలో ఉన్న నూతన గ్రంధాలయ భవనాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రంధాలయ భవనానికి అవసరమైన విద్యుత్ కనెక్షన్ కోసం సింగరేణి అధికారులతో చర్చించి త్వరలోనే అందుబాటులోకి తీసుకొచ్చేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.అదనంగా,



గ్రంధాలయంలో పుస్తకాల అమరిక కోసం అవసరమైన ఫర్నిచర్ ఏర్పాటు చేయాలని, పుస్తక విభాగం, పత్రికల విభాగాలకు వేర్వేరు పార్టిషన్ లో ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రస్తుత ప్రాంగణంలో ఉన్న సెల్ టవర్



పక్క నుంచి ప్రధాన గేటు ఏర్పాటు చేయాలని నిర్ణయించారని, దీనికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. సింగరేణి అధికారులతో చర్చించి గ్రంధాలయ ప్రాంగణంలో ఉన్న కర్రను తొలగించే చర్యలు కూడా తీసుకుంటామని కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ విజయలక్ష్మి, గ్రంధాలయ కార్యదర్శి శ్రీలత, తహసిల్దార్ శ్రీనివాసులు, ఏఈ మహేందర్, గిర్దావర్ రామస్వామి, గ్రంధాలయ సిబ్బంది చంద్రమౌళి, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# నోడల్ అధికారుల పాత్ర కీలకం



## రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలను పాటించాలి

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ అర్బన్, జనవరి 29, మేజర్ న్యూస్ సూర్య:రానున్న గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో నోడల్ అధికారులదే కీలక పాత్ర అని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.రాబోయే గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల నిర్వహణకై నియమించిన నోడల్ అధికారులతో బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ హాలు లో అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూనోడల్ అధికారులంద రూ వారికి కేటాయించిన అంశాలపై పూర్తిగా అవగాహన కలిగి ఉండి ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా గ్రామ పంచాయతీ ఎన్నికలు విజయవం తంగా నిర్వహించాలన్నారు.ఎన్నికల సంఘం ఆదేశాలకు అనుగుణంగా పనిచేయాలని,ఎన్నికల విధులు నిర్వహించే ప్రతీ అధికారి ఎలక్షన్ కమిషన్ ద్వారా జారీ చేసిన హ్యాండ్ బుక్ ను క్షుణం గా చదివి అవగాహన చేసుకోవాల న్నారు. అనంతరం ఎంపీడీఓ లతో సమీక్షిస్తూగ్రామసభలలో వచ్చిన దరఖాస్తు లను త్వరితగతిన పరిశీలించి ఆన్లైన్ ప్రక్రియ ను పూర్తి చేయాలనీ ఎంపీడీఓ లను కలెక్టర్ ఆదేశించారు. పంచాయతీ సెక్రటరీ లు పన్ను వసూళ్ల పైన దృష్టి పెట్టాలన్నారు. నర్సరీ ల గురించి మాట్లాడుతూ



అన్ని గ్రామ పంచాయతీ నర్సరీ లలో బ్యాగ్ లలో విత్తనాలను నాటలని, నారు మడులను విధిగా పెంచాలన్నారు . సమావేశం లో జడ్పీ సీఈఓ మాధురి షా, డి ఆర్ డి ఓ వసంత,డీపీవో స్వరూప రాణి, నోడల్ అధికారులు పాల్గొన్నారు.

# మంత్రి శ్రీధర్ బాబు ను సన్మానించిన దండు రమేష్



మల్హర్, జనవరి 29 మేజర్ న్యూస్ సూర్య: దావోస్ సింగపూర్ పర్యటనను విజయవంతంగా ముగించుకుని 1.79 లక్షల కోట్లు పెట్టుబడులు సాదించుకు వచ్చిన ఐటి, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ను బుధవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సిసెల్ జిల్లా అధ్యక్షులు దండు రమేష్ హైదరాబాద్ లోని మినిష్టర్ క్వార్టర్స్ లో కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు. వారివెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు జంగిడి సమ్మయ్య తదితరులు ఉన్నారు.

# వరంగల్ లో ఉగ్రవాదుల కలకలం

వరంగల్ ప్రతినిధి జనవరి 29 మేజర్ న్యూస్ (సూర్య): వరంగల్ నగర ప్రాంతానికి చెందిన వ్యక్తి కి ఉగ్రవాదుల తో సంబంధాలు ఉన్నాయనే వార్తా వరంగల్ నగరం ఒక్కసారిగా ఉలిక్కిపడింది.తెలంగాణలో ఉగ్రవాదుల తాకిడి ఈ మధ్య కాలంలో కనిపించలేదు.2013లో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో దిల్ సుఖ్ నగర్ లో ఉగ్రవాదులు రెండు చోట్ల బాంబు పేల్చారు.అప్పటికీ తెలంగాణ రాలేదు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన తరువాత ఉగ్రవాదుల ఊసే లేదు. తెలంగాణలోకి ఉగ్రవాదులు ప్రవేశించాలని చూస్తే.. వారిని పోలీసులు అరెస్ట్ చేసే వారు. కానీ తాజాగా తెలంగాణ రాజధాని హైదరాబాద్ లో కాకుండా వరంగల్ లో ఉగ్రవాదుల కలకలం సృష్టించారు. వరంగల్లో జక్రియా అనే వ్యక్తికి పాకిస్థాన్ టెర్రరిస్టులతో సంబంధాలు ఉన్నట్లు గుర్తించారు.దేశంలో మతమార్పిడిలను ప్రోత్సాహిస్తున్న జమాతే ఇస్లామిక్ సంస్థ కు జాతీయ అద్యక్షుడు గా కొనసాగుతున్న ఇజక్రియాను చెన్నై ఎయిర్ పోర్టో అదుపులోకి తీసుకున్నారు పోలీసులు. గత కొంత కాలంగా వరంగల్ శివనగర్ అండర్ బ్రిడ్జి వద్ద బిర్యానీ సెంటర్ నడుపుతున్న జక్రియా కొన్నేళ్లుగా పాక్ ఉగ్రవాదులతో జక్రియా సంబంధాలు కొనసాగిస్తున్నట్టు గుర్తించాయి నిఘా వర్గాలు. దీంతో అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు పోలీసులు.

# వేగం కన్న ప్రాణం మిన్న



### మితిమీరిన వేగంతో వాహనాలు నడపరాదు

### 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరు డ్రైవింగ్ లైసెన్స్ తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ పి . ప్రావిణ్య

హనుమకొండ, జనవరి 29 మేజర్ న్యూస్ సూర్య: వేగంకన్నా ప్రాణం మిన్న'' అనే విషయాన్ని ప్రతి పౌరుడు గుర్తుంచుకోవాలని తనపై ఆధారపడి ఉన్న కుటుంబ సభ్యుల గురించి ఆలోచించాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. చిన్న చిన్న నిర్లక్ష్యమైన తప్పిదాల కారణంగా ప్రతి ఏటా ఎన్నో కుటుంబాలు రోడ్డు ప్రమాదాల కారణంగా విలువైన ప్రాణాలు కోల్పోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం కలెక్టర్ సమావేశ మందిరంలో నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో గ్రామీణ వాలంటీర్లకు, స్వయం సహాయక సంఘాలకు జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాలలో భాగంగా ఒక్కరోజు అవగాహన కార్యక్రమాన్ని కలెక్టర్ సమావేశ మందిరం లో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పట్టణ ప్రాంతంతో పాటు గ్రామీణ ప్రజలలో ట్రాఫిక్ నిబంధనలు అవగాహన లోపం వలన తరచూ రోడ్డు ప్రమాదాలు సంభవించడం జరుగుతుందని వాటిని నివారించేందుకు గాను నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ట్రాన్స్పోర్ట్, వరంగల్ పోలీస్ కమిషనర్ సహకారంతో ఈ నెల 17 నుండి 31 జనవరి వరకు రోడ్డు భద్రత వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. గ్రామీణ ప్రాంతంలో యువతతో పాటు స్వచ్ఛంద సంస్థలు, మహిళా స్వయం సహాయక సంఘాలకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించడం ద్వారా ప్రతి కుటుంబానికి అవగాహన కల్పించిన వారమవుతావని తద్వారా ప్రమాదాలు నివారించవచ్చునని కలెక్టర్ తెలిపారు. నగరవాసులే కాకుండా ప్రతిరోజు గ్రామీణ ప్రాంతం నుండి వివిధ వాహనాల ద్వారా ప్రయాణించడం జరుగుతుందని ట్రాఫిక్ నిబంధనలు పాటు హెల్మెట్ ధరించడం, కారు నడిపేటప్పుడు సీటు బెల్ట్ ధరించాలన్నారు. భారీ వాహనాలు



నిబంధనలకు వ్యతిరేకంగా వాహనాలు పార్కింగ్ చేయడం మొదలు తప్పిదాల వల్ల తరచూ రోడ్డు ప్రమాదాలు సంభవించడం జరుగుతుందని తెలిపారు . 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు డ్రైవింగ్ లైసెన్స్ పొంది ఉండాలని మితిమీరిన వేగంతో వాహనాలు నడపరాదని అన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలు నివారించ వచ్చునని తెలిపారు. అదేవిధంగా ఆపదమిత్ర కార్యక్రమంలో భాగంగా యువ వాలంటీర్లను నియమించి ప్రకృతి వైపరీత్యాల వల్ల సంభవించు ప్రమాదాలను నివారించేందుకు,అత్యవసర పరిస్థితిలో యువ వాలంటీర్లకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. అంతకు ముందు అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి కలెక్టర్ కార్యాలయం నుండి అదాలత్ వరకు నిర్వహించే అవగాహన ర్యాలీని ప్రారంభించారు. నెహ్రూ యువ కేంద్ర డిప్యూటీ డైరెక్టర్ అన్వేష్ మాట్లాడుతూ హన్మకొండ జిల్లా పరిధిలోని గ్రామీణ వాలంటీర్లకు, స్వయం సహాయక సంఘాలకు శిక్షణ ఇవ్వడం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో పూర్తి అవగాహన కల్పించేందుకు దోహదపడుతుందని అభిలాషించారు. సమావేశంలో ట్రాన్స్పోర్ట్ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ పుప్పాల శ్రీనివాస్,ట్రాఫిక్ ఏసిపి ముప్పాల శ్రీనివాస్, ఏపీడి సుధీర్ , జిల్లాట్రెజరీ అధికారి శ్రీనివాసరావు, సిఐ సీతారెడ్డి,నేషనల్ యూత్ అవార్డు గ్రహీత ఆకలపల్లి మధు జేడీఎం శ్రీనివాస్ ఎస్సై రామారావు తదితరులు పాల్గొన్నారు..................



### గంజాయి, మత్తు పదార్థాల నియంత్రణకు

## పటిష్టమైన చర్యలు చేపట్టాలి

### జిల్లా కలెక్టర్ డా సత్య శారద



వరంగల్, జనవరి 29, మేజర్ న్యూస్ సూర్య: జిల్లాలో గంజాయి, మత్తు పదార్థాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా సత్య శారదఅధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో మత్తు పదార్థాల నియంత్రణపై డిసిపి రవీందర్ తో కలసి సంబంధిత శాఖల అధికారులతో మత్తు పదార్థాల నియంత్రణ పై ఆయా శాఖల సమన్వయ సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు గురి కాకుండా చూడాలని అన్నారు.విద్యాసంస్థల సమీపం లో 100 మీటర్ల మేరకు ఎలాంటి కిరాణా షాపులలు ఉండకూడదు అనే నిబంధనను పాటించాలని పోలీస్ అధికారులకు సూచించారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలు విక్రయించుటకు అనుమానస్పద ప్రాంతాలలో నిఘా వేసి తరచూ పెట్రోలింగ్ చేయాలని డీసీపీ రవీందర్ తగు సూచనలు చేశారు . జిల్లాలో ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ కాలేజీలలో ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు గా విద్యార్థిని విద్యార్థినులను ఏర్పాటు చేసి వారిని తరచు కాలేజీ విద్యార్థుల ప్రవర్తన నియమాల్ని పసిగడుతూ ఏదైనా అనుమానం వచ్చినట్లయితే వారిని గుర్తించి కౌన్సిలింగ్ ఇప్పించేలా చర్యలు తీసుకోవాల్సిందిగా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ అధికారి మాధవ రావును ఆదేశించారు. హయ్యర్ ఎడ్యుకేషన్ ప్రిన్సిపాల్ లను ఆకస్మికంగా అన్ఎక్స్పెక్టెడ్ గా తనిఖీలు చేయాల్సిందిగా ఈ సందర్భంగా సూచించారు. కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సాంకేతిక పరిజ్ఞానం మీద అవగాహన ను పెంపొందించుకోవాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

### సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలకు

### చేరుకున్న కలాం స్ఫూర్తి యాత్ర

జనగామ, అర్బన్ జనవరి 29 ,మేజర్ న్యూస్ సూర్య: అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతో దోహదపడుతుందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు ఎడోద్వాజ సంస్థ వ్యవస్థాపకుడు, సిఈఓ మధులాష్ బాబు నేతృత్వంలో ప్రారంభమైన ఫ్లో బస్సు కలాం స్ఫూర్తి యాత్ర బుధవారం జిల్లా లోని సాంఘిక సంక్షేమ బాలుర పాఠశాల,కళాశాల కు చేరుకుంది. కార్యక్రమానికి కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ముఖ్య అతిధిగా పాల్గొని ఫ్లో బస్సు లోని ఐ ఒ టీ, ఏ ఆర్వి ఆర్, రోబోటిక్స్, ఏ ఐ, 3డి ప్రింటింగ్ వంటి 16 ఆధునిక సాంకేతికతలను తిలకించారు .అనంతరం



కలెక్టర్ మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి సైన్స్ అండ్ టెక్నాలజీ మీద అవగాహన కలిగి ఉండటమే కాకుండా నూతన ఆవిష్కరణల దిశగా టెక్నాలజీని ఉపయోగించే స్థాయికి ఎదగాలని అన్నారు డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం



స్ఫూర్తితో ప్రారంభమైన ఈ యాత్ర, ఆధునిక సాంకేతికతను రాష్ట్రం లోని విద్యార్థులకు చేరవేసి, వారికి ఆవిష్కరణశక్తి, శాస్త్రీయ ఆసక్తిని పెంపొందించడమే ప్రధాన లక్ష్యంగా కొనసాగుతోందన్నారు. ఈ మొబైల్ సైన్స్ ల్యాబ్ ద్వారా సాంకేతికతలను బహిర్గతం చేయడమే కాకుండా విద్యార్థులకు సృజనాత్మకతను పెంపొందించి ప్రాక్టికల్ అనుభవాన్ని కూడా అందిస్తుందన్నారువిద్యార్థులు ఎప్పటికప్పుడు సాంకేతిక పరిజ్ఞానం పైన



అవగాహన పెంచుకుంటే వారు కేరిర్ లో ఉన్నత స్థానం లో నిలబడతారన్నారు. అనంతరం సాంఘిక సంక్షేమ పాఠశాల, కళాశాల వంట గదిని, సరుకులని, టాయిలెట్స్ ను కలెక్టర్ పరిశీలించారు. మెనూ ని అలాగే వంట గదిలోని పప్పులు, ఇతర వంట సామాను, గుడ్లు తదితర వాటిని కలెక్టర్ క్షుణ్ణం గా పరిశీలించారు.వంట గదిలో వంటల తయారీ విధానంను చూసి ఆ తర్వాత విద్యార్థులతో కలిసి కలెక్టర్ భోజనం చేసారు .ఈ కార్యక్రమం లో డి.సిఓ, ప్రిన్సిపాల్ శ్రీనివాస రావు, ఫ్లో బస్ బృంద సభ్యులు శ్రీజ సోగల,అర్చన నాగపురి,ఎన్ అజయ్ రెడ్డ,దిలీప్ కుమార్,సాయి సుబ్రమణ్యాం ,రోహిత్ జలగం,ఫ్లో బస్సు పైలట్ రమేష్ తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులు నిర్దిష్ట లక్ష్యంతో ముందుకు సాగాలి




### స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ రంగారావు

నెక్కొండ జనవరి 29: విద్యార్థులు పాఠశాల స్థాయిలోనే లక్ష్యాలను నిర్దేశించుకొని ముందుకు సాగాలని నెక్కొండ స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ ఎం .రంగారావు కోరారు. నెక్కొండ మండలం అప్పలరావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం పదవ తరగతి విద్యార్థులకు ఎస్జీటీ ఉపాధ్యాయురాలు ఆకుల శోభారాణి అందించిన స్టడీ మెటీరియల్, పరీక్ష ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే.రవీందర్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా రంగారావు హాజరై మాట్లాడారు. విద్యార్థులు చదువుతోపాటు స్వీయ క్రమశిక్షణను పాటించాలన్నారు. అప్పలరావుపేట హైస్కూల్ హెచ్ఎం రవీందర్ మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షల షెడ్యూలు విడుదలైనందున విద్యార్థులు పక్కా ప్రణాళికతో పరీక్షలకు సిద్ధం కావాలన్నారు. 100 శాతం ఫలితాలను సాధించి ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందిస్తున్న అంశాన్ని ప్రజలకు తెలియ చెప్పాలన్నారు. అప్పలరావుపేట ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఆకుల శోభారాణి గతంలో విద్యార్థులకు స్కూల్ బ్యాగులను అందించగా ప్రస్తుతం పదవ తరగతి విద్యార్థులకు పరీక్షలకు అవసరమ య్యే మెటీరియల్ అందజేసి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ సంద ర్భంగా విద్యార్థులకు సొంత ఖర్చులతో అవసరమైన వస్తువులు కొనుగో లు చేసి ఉచితంగా అందిస్తున్న శోభారాణిని పాఠశాల ఉపాధ్యాయ బృం దం శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు శ్రవణ్ కుమార్, ప్రాథమిక పాఠశాల ప్రధానో పాధ్యాయులు సుధాకర్, హై స్కూల్ ఉపాధ్యాయులు రవీంద్రనాథ్, గీత యాకయ్య భూలక్ష్మి దయాకర్, రమేష్, అయూబ్ తదితరులు పాల్గొన్నారు.

## మేడారం సమ్మక్క సారలమ్మ తల్లులను దర్శించుకున్న టీజీ ఎంపీడీసీఎల్ సిఎండి



ములుగు, సూర్య ప్రతినిధి జనవరి 29 (మేజర్ న్యూస్ సూర్య): మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ తల్లులను వరుణ్ రెడ్డి సిఎండి టీజీ ఎన్పీడీసీఎల్ బుధవారం దర్శించుకోవడం జరిగింది. మినీ మేడారం జాతరకు సంబంధించిన పనులను త్వరగా ముగించాలని, మేడారం జాతరకు ఎటువంటి అంతరాయం రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఈ సందర్భంగా సీఎండీ విద్యుత్ అధికారులకు, సిబ్బందికి ఆదేశించడం జరిగింది. నూతనంగా నిర్మిస్తున్న 33 కెవి లైన్ ములుగు నుండి మల్లంపల్లి



వరకు పరిశీలించడం జరిగింది. అనంతరం వరుణ్ రెడ్డి మాట్లాడుతూ మినీ జాతరకు విద్యుత్ సిబ్బంది అందరూ సన్నద్ధంగా ఉన్నారని, జాతరకు ఎటువంటి అంతరాయం రాకుండా జాగ్రత్తలు తీసుకుంటారని తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ బీకాం సింగ్, ఎస్ఈ భూపాలపల్లి మల్సూర్ నాయక్, డిఈ ములుగు నాగేశ్వరావు, డిఈ ఎంఆర్టి సదానందం, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

# గద్దర్ పట్ల బండి సంజయ్ అనుచిత వ్యాఖ్యలు సరికాదు

### బహిరంగ క్షమాపణలు చెప్పాలి

### మాలమహానాడు మండల కన్వీనర్ పసుల పోచయ్య డిమాండ్

మల్హార్, జనవరి 29 మేజర్ న్యూస్ సూర్య: ప్రజా యుద్ధ నౌక గద్దర్ పట్ల కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ అనుచిత వ్యాఖ్యలు సరికాదని మల్హార్రావు మండల మాల మహానాడు కన్వీనర్ పసుల పోచయ్య తీవ్రంగా ఖండించారు. బుధవారం మండలంలోని వల్లెంకుంట లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు.. ప్రజా యుద్ధ నౌక గద్దర్ తన జీవితం మొత్తం ప్రజల పక్షాన నిలబడి అనగారిన వర్గాల కోసం భూస్వామ్య, పెట్టుబడిదారీ, బానిసత్వ విముక్తి కోసం, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన వెన్నులో తూటాలను పెట్టుకుని తన చివరి శ్వాస వరకు ప్రాణాలను సైతం లెక్క చేయకుండా పోరాటం చేశారని తెలిపారు. పద్మశ్రీ అవార్డులను పార్టీలకు బావాజాలనికి ముడిపెట్టి దిగజారి మాట్లాడటం పత్రికల్లో ప్రఛార మాధ్యమాల్లో ఎక్కాలన్న తాపత్రయమేనని అన్నారు. బండి సంజయ్ కు ప్రజా పోరాటాలు, ఉద్యమాల నిర్మాణాలపై అవగాహన లేక బాధ్యతారహితంగా గద్దర్ ను అవమానించి మాట్లాడడం దిగజారుడు తనానికి నిదర్శనం అన్నారు. బండి సంజయ్ వాఖ్యలను ప్రజా



స్వామిక వాదులు, మేధావులు, విద్యార్థులు వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వారి వెంట జిల్లా కన్వీనర్ గడ్డం ముత్తయ్య, మండల కో కన్వీనర్ వేల్పుల పోచయ్య, నాయకులు నార రాజేష్, ఎడ్ల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టిసన్ మానేటి నాగరాజు కుటుంబానికి అండగా ఉంటాం

### కేటీపిపి చీఫ్ ఇంజనీర్ ప్రకాష్



గణపురం రూరల్ జనవరి 29 మేజర్ న్యూస్ సూర్య: చెల్పూర్ గ్రామానికి చెందిన ఆర్టిసన్ మానేటి నాగరాజు కుటుంబానికి అండగా ఉంటామని కేటీపిపి చీఫ్ ఇంజనీర్ ప్రకాష్ అన్నారు. కేటీపీపి సర్వీస్ బిల్డింగ్ లో ఇటీవల అకాల మృతి చెందిన ఆర్టిసన్ కార్మికుడు మానేటి నాగరాజు సంతాప సభ ఆర్టిసన్ కార్మికులు నిర్వహించగా ఈ సంతాప సభలో చీఫ్ ఇంజనీర్ ప్రకాష్ నాగరాజు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆర్టిసన్ కార్మికుడు నాగరాజు అతి చిన్న వయసులో అకాల మృతి చెందడం బాధాకరమని అతని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి ని తెలిపారు.ఆర్టిసన్ కార్మికులకు కేటీపిపి లో నిర్వహిస్తున్న 'అక్యూపేషనల్ హెల్త్ చెక్ అప్ ' ను అందరూ సద్వినియోగం చేసుకోవాలని, హెల్త్ విషయాల్లో జాగ్రతగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఎస్. ఈ లు, డి. ఈ లు ఇంజనీర్ అసోసియేషన్ నాయకులు, వివద ట్రేడ్ యూనియన్ నాయకులు, ఓ అండ్ ఎమ్ ఆర్టిసన్ కార్మికులు, ఆర్టిసన్ జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

## యంగ్ స్టార్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో సాయి చైతన్య జన్మదిన వేడుకలు



గణపురం,జనవరి 29 మేజర్ న్యూస్ సూర్య: గణపురం యంగ్ స్టార్ యూత్ క్లబ్ బాల్ బ్యాట్మెంటన్ అసోసియేషన్ క్రీడాకారుల ఆధ్వర్యంలో బుధవారం తెలంగాణ నార్కోటిక్ బ్యూరో ఎస్పి పోతరాజు సాయి చైతన్య ఐపీఎస్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. క్రీడాకారుల ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం సాయి చైతన్య జన్మదిన వేడుకలు క్రీడా మైదానంలో నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. సాయి చైతన్య గణపురం ట్రైన్ ఐపీఎస్ గా మూడు నెలలపాటు పనిచేసారు అప్పటినుండి గణపురం మండలం తో ఆయనకు ప్రత్యేక అనుబంధం దీంతో యంగ్ స్టార్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో క్రీడా మైదానంలో కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మామిడి చెట్టు రవి , గుండెబోయిన తిరుపతి గౌడ్, కే సతీష్ పోలీస్ కానిస్టేబుల్, మోటపోతుల చందర్ గౌడ్, జే సదయ్య, కే సతీష్, ఎన్ వెంకట్, వై రాజన్న, ఏ శంకర్ ముక్కెర సుకేందర్ గౌడ్ ఎస్కే అంజత్, ఏ రాజు, పోలీస్ కానిస్టేబుల్ నామాల కుమార్ గౌడ్, దూడపాక దుర్గయ్య. జి రామకృష్ణ, ఏం ప్రభాకర్, బి రవి,కే శీను తదితరులు పాల్గొన్నారు.

### సిఐటియు డైరీ క్యాలెండర్ ఆవిష్కరించిన సి ఈ ప్రకాష్



గణపురం రూరల్, జనవరి 29 మేజర్ న్యూస్ సూర్య: కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్టులో యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయ్ యూనియన్ సిఐటియు డైరీ క్యాలెండర్ ను బుధవారం కెటిపిపి. చీఫ్ ఇంజనీర్ ప్రకాష్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా సిఐటియు అధ్యక్షులుబంధు సాయిలు. కార్యదర్శి రమేష్. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలువేరు మల్లయ్య. బ్రాంచ్ సిఐటియు అధ్యక్షులు ఇనుగాల కుమార్. రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ కొడపాక కిరణ్. తుండ్ల సురేష్. బ్రాంచ్ ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి కృష్ణమూర్తి సురేష్ మారపల్లి భూమయ్య. నారాయణ. అనిల్ .తదితరులు పాల్గొన్నారు.

# 65.8 కోట్ల అభివృద్ధి పనులకు కౌన్సిల్ ఆమోదం




వరంగల్ ప్రతినిధి జనవరి29 మేజర్ న్యూస్ సూర్య : బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్ లో బుధవారం వరంగల్ నగర అభివృద్ధి పై వాడివేడిగా కౌన్సిల్ సమావేశం జరిగింది. బల్దీయా కౌన్సిల్ సమావేశం ను నగర మేయర్ గుండు సుధారాణి అధ్యక్షతన నిర్వహించారు.ఇటీవల మరణించిన మాజీ ప్రధాని స్వర్గీయ డా. మన్మోహన్ సింగ్ కు కౌన్సిల్ సంతాపం తెలిపి 2 నిం.లు మౌనం పాటించారు.కౌన్సిల్ సమావేశం లో 23ఎజెండా అంశాలు రూ. 65.8 కోట్ల అభివృద్ధి పనులకు ఆమోదం తెలిపారు. వరంగల్ లోక్ సభ సభ్యురాలు డా.కడియం కావ్య బల్దియా ఎక్స్ అఫిషియో సభ్యురాలిగా కమిషనర్ ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం బల్దియా పరిధిలోని పేద రైతు కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ రైతు భరోసా అమలుకు కౌన్సిల్ ఏకగ్రీవ తీర్మానం చేశారు.

**రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ మాట్లాడుతూ**

వరంగల్ మహా నగర సమగ్రాభివృద్ధే ధ్యేయం గా రాష్ట్ర ముఖ్యమంత్రి నిధుల ఇస్తున్నారని అన్నారు.రూ. 6100 కోట్ల రూపాయలు మంజూరు చేయడం వరంగల్ గొప్ప విషయం అన్నారు.బల్దియా లో గతంలో పెండింగ్లో ఉన్న అభివృద్ధి పనుల బిల్లులను రూ.187 కోట్లు నిధులు మంజూరు చేశారన్నారు. కౌన్సిల్ సమావేశంలో ప్రతి కార్పొరేటర్ తమ సమస్యలు తెలిపే విధంగా అవకాశం కల్పించామని, వారి డివిజన్ సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇటీవల ప్రతి డివిజన్ అభివృద్ధి కొరకు రూ. 30 లక్షల లు పార్టీలకతీతంగా కేటాయించారు.ప్రతి డివిజన్ కు నిధుల లభ్యతను బట్టి అభివృద్ధి నిమిత్తం నిధులు మంజూరు చేయాలని మేయర్ ను కోరారు.

**నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ**

హైదరాబాద్ నగరంతో సమానంగా వరంగల్ మహా నగర సమగ్రాభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం నవంబర్ లో నగరాభివృద్ధికి సుమారు రూ.6100 కోట్లు మంజూరు చేశారన్నారు.అండర్ గ్రౌండ్ డ్రైనేజ్,ఎస్.టి.పి అండర్ గ్రౌండ్ కేబుల్ సిస్టం ఏర్పాటు చేయుటకు రూ. 4100 కోట్ల నిధులు కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం ఎంతో సంతోషదాయకంగా ఉందన్నారు.ఉత్తర తెలంగాణలో వ్యాపార వాణిజ్య కోసం వరంగల్ నుండి విమాన రవాణా సేవల పునరుద్ధరణకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భూసేకరణ కోసం రూ. 205 కోట్ల నిధులు కేటాయించడం హర్షణీయం. రానున్న రోజుల్లో పారిశ్రామికవేత్తలు వరంగల్ వైపు చూసే పరిస్థితి ఉందన్నారు.వరంగల్ నగర సమగ్ర అభివృద్ధి కోసం అడగగానే నిధులు మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి,రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కు వరంగల్ నగర ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలిపారు. 2019 సం. నుండి పెండింగ్ లో ఉన్న రిజిస్ట్రేషన్ స్టాంప్ డ్యూటీ బకాయిలు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిందని.ఈ నిధులతో ఒప్పంద ఉద్యోగ కార్మికుల జీతభత్యాలు, విద్యుత్ బిల్లులు, ఈ.ఎస్.ఐ., ఈ.పి.సి., బకాయిలు చెల్లించేందుకు మార్గం సుగమమైందని అన్నారు.న్యూఢిల్లీలో గత నవంబర్ లో జరిగిన 16వ ఆర్థిక సంఘం సమావేశంలో నగరానికి వరద నీటి కాలువలు భూగర్భ, సరస్సులు నీటి వనరుల పునరుద్ధరణ,నీటి సరఫరా వంటి సమగ్ర అభివృద్ధికి అదనంగా 5 వేల కోట్ల రూపాయలు, బయోమైనింగ్ ప్లాంట్లను స్థాపించుటకు 50 కోట్ల రూపాయలు,స్వచ్ఛభారత్ మిషన్ ఫండ్ కింద 100 కోట్ల రూపాయలు మంజూరు చేయాలని కోరడం జరిగిందని తెలిపారు.భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈనెల 18-25 వ తేదీ వరకు గౌరవ కార్పొరేటర్లకు,బల్దియా ఉద్యోగులకు,మీడియా ప్రతినిధులకు, కాంట్రాక్టర్లకు క్రీడల పోటీలలో విజేతలకు డాక్టర్ అశ్విని తానాజీ వాకడేతో కలిసి పురస్కారాలు ప్రధానం చేయడం జరిగిందని తెలిపారు.హనుమకొండ,వరంగల్ ల్లో సీఎం కప్ క్రీడల ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు.

**ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య మాట్లాడుతూ**

అజంజాహి మిల్ భవన నిర్మాణ అంశంపై తీసుకున్న చర్యలపై అధికారులు వివరణ ఇవ్వాలని కోరగా, కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే వివరణ ఇస్తూ అక్రమ నిర్మాణం జరగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని, భవన నిర్మాణ అనుమతులను రద్దు చేస్తూ నోటీసులు జారీ చేయగా వారు



కోర్టుకు ఆశ్రయించగా,ప్రస్తుతం ఈ సమస్య కోర్టు పరిధిలో ఉందన్నారు.ఈ అంశంపై రెవిన్యూ శాఖ వారి సహకారం కావాలని కమిషనర్ కోరారు.

**వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ**

రాజకీయాలకతీతంగా అన్ని డివిజన్లకు డివిజన్ కు 30 లక్షలు కేటాయించడం వల్ల అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. ప్రతి డివిజన్ కు మరో 30 లక్షలు చొప్పున, అదేవిధంగా ప్రతి మూడు నెలలకోసారి ప్రతి డివిజన్ కు అత్యవసర పనుల నిమిత్తం 5 లక్షల రూపాయలు కేటాయించాలని కోరారు.

వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు మాట్లాడుతూ నగర పాలక సంస్థ పరిధిలో తన నియోజకవర్గానికి సంబంధించిన 31 గ్రామాలు విలీనమైనందున ఆయా గ్రామాల నిరుపేద రైతు కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందించుటకు గాను కౌన్సిల్ ద్వారా ఏకగ్రీవంగా తీర్మానం చేసి ప్రభుత్వానికి పంపాలని కోరారు. పలువురు కార్పొరేటర్లు ఆయా డివిజన్లకు సంబంధించిన అనధికారిక నిర్మాణాలు,దోమల నివారణ వీధి దీపాలు సరిగా వెలగక పోవడం కుక్కల బెడద తదితర సమస్యలను కౌన్సిల్ దృష్టికి తీసుకురాగా సంబంధిత విభాగాల అధికారులు తగు చర్యలు తీసుకోవాలని మేయర్ ఆదేశించారు.ఈ సమావేశంలో ఎమ్మెల్సీ పోచం పెల్లి శ్రీనివాస్ రెడ్డి, కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే,డిప్యూటీ మేయర్ రిజ్వాన మసూద్ షమీం,కార్పొరేటర్లు, బల్దియా కు చెందిన వివిధ విభాగాల ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.









## మాజీ వైస్ చైర్మన్ ను పరామర్శించిన డాక్టర్ రాజేశ్వరప్రసాద్, సాయి తిరుపతి రెడ్డి రమణారెడ్డిలు

పరకాల, జనవరి 29, మేజర్ న్యూస్ సూర్య: పరకాల మాజీ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్ రెడ్డిని బుధవారం ప్రముఖ వైద్యు లు, లలిత సంస్థల అధినేత డా క్టర్ పి. రాజేశ్వర ప్రసాద్ , బీఆర్ ఎస్ సినియర్ నాయకులు చం దుపట్ల సాయి తిరుపతి రెడ్డి, బిజేపి సినియర్ నాయకులు చం దుపట్ల రమణా రెడ్డి లు పరామ ర్శించారు. మాజీ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్ రెడ్డి తండ్రి వెంకట్ రెడ్డి మృతి చెందగా మూడవ రోజు సందర్భంగా వారు రేగూరి విజయపాల్ రెడ్డిని పరామర్శించారు. వారి వెంట బీఆర్ఎస్ పట్టణ ఉపాధ్యక్షులు దుంపేటి నాగరాజు, చేరిపెలి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## రేగూరిని పరామర్శించిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

పరకాల, జనవరి 29, మేజర్ న్యూస్ సూర్య: పరకాల మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ , బీఆర్ఎస్ సినియర్ నాయకులు రేగూరి విజయపాల్ రెడ్డి తండ్రి రేగూరి వెంకట్ రెడ్డి మృతి చెందగా బుధవారం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, రిటైర్డ్ (విఆర్ఎస్) ఐపిఎస్





అధికారి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్ రెడ్డి ని పరామర్శించారు. రేగూరి వెంకట్ రెడ్డి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన వెంటన మాజీ కౌన్సిలర్లు, స్వేరో నాయకులు , బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# కష్టపడి చదవండి అన్ని సౌకర్యాలు కల్పిస్తాం

**ఎలాంటి సమస్యలున్నా మా దృష్టికి తేవాలి**

**వారంలో రెండుసార్లు అధికారులు తనిఖీ చేయాలి**

**పాఠశాలలో సమస్యలు లేకుండా చూస్తాం**

**కలెక్టర్ రాహుల్ శర్మ**

**గణపురం కస్తూర్బా గాంధీ పాఠశాల ఆకస్మిక తనిఖీ**



గణపురం జనవరి 29 మేజర్ న్యూస్ సూర్య: విద్యార్థులు కష్టపడి చదవాలని వారికి ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని పాఠశాలలోఎలాంటి సమస్యలున్నా మా దృష్టికి తేవాలని వారంలో రెండుసార్లు అధికారులు తనిఖీ చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. బుధవారం కలెక్టర్ గణపురం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన వంటగదిలో వంట సామాగ్రిని విద్యార్థుల కోసం వండిన పదార్థాలను పరిశీలించారు. పాఠశాలలో నిలువచేసిన వంట సామాగ్రిని తనిఖీ చేసి సరిపడా వస్తువులు ఉన్నాయా లేదా వంట కోసం ఉపయోగపడే సామాగ్రి అవసరం ఉందా అని ఎస్ఓ లావణ్యను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా చలికాలంలో అన్ని ఆశ్రమ పాఠశాలల్లో ఏర్పాటుచేసిన గీజర్ లు పనిచేస్తున్నాయా లేదా దుప్పట్లు



సరిపడా ఉన్నాయా అని విద్యార్థులను కలెక్టర్ అడిగి పాఠశాల పరిస్థితిని తెలుసుకున్నారు. కస్తూర్బా గాంధీ పాఠశాలలో మరుగుదొడ్లు స్నానపు గదులు పాతబడిపోవడం వల్ల విద్యార్థినిలకు ఇబ్బంది ఎదురవుతుందని అదేవిధంగా లో వోల్టేజీ సమస్య ఉందని మిషన్ భగీరథ నీరు రావడంలేదని ఎస్ఓ లావణ్య కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన స్పందించి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా పాఠశాలలో అన్ని సమస్యలు పరిష్కరిస్తామని తమకు దృష్టికి వచ్చిన సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఉత్తీర్ణత శాతం సాధించాలని ఎప్పటికప్పుడు పాఠశాలలోని సమస్యలను తమ దృష్టికి తేవాలని సూచించారు. ఆశ్రమ పాఠశాలలను ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలని డిఈ ఓ ను కలెక్టర్ ఆదేశించారు. ఆయన వెంట డిఇఓ రాజేందర్ తాసిల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామి, ఎంపీడీవో ఎల్ భాస్కర్, ఎం.ఆర్.ఐ దేవేందర్, పంచాయతీ కార్యదర్శి ఉమ్మల్ల విజేందర్



తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగినుల వసతిగృహ భవన నిర్మాణాన్ని ప్రారంభానికి సిద్ధం చేయండి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**





వరంగల్, జనవరి 29, మేజర్ న్యూస్ సూర్య: ప్రభుత్వ ఉద్యోగినుల వసతిగృహ భవనాన్ని త్వరితంగా పూర్తిచేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. బుధవారం వరంగల్లోని దేశాయిపేట శివాలయం వద్ద తెలంగాణ రాష్ట్ర మహిళా కార్పొరేషన్ ఆధ్వర్యంలో 4 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న ప్రభుత్వ ఉద్యోగినుల గృహ భవన నిర్మాణ పనుల పురోగతిని క్షేత్ర స్థాయిలో పరిశీలించి భవనం నిర్మాణం దాదాపు గా పూర్తయినందున ఫినిషింగ్ పనులు పూర్తిచేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి ,డి ఆర్ డి ఓ కౌసల్యాదేవి, జిల్లా సంక్షేమ అధికారి రాజమణి,మహిళ ప్రాంగణ మేనేజర్ జయశ్రీ, తహశీల్దార్ ఇక్బాల్ మెప్మా డీఎంసీ రేణుక, సి. రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## జీతాలు రావడం లేదని నల్ల బ్యాడ్జీలతో

# ఈజీయస్ సిబ్బంది నిరసన

### ఎంపీడీవోకు వినతిపత్రం అందజేత



స్టేషన్ ఘనపూర్,జనవరి29,మేజర్ న్యూస్(సూర్య):గత మూడు నెలల నుంచి తమ జీతాలు రావడం లేదని జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండల పరిధిలో పనిచేసే ఈజీయస్ సిబ్బంది ఏపీవో ప్రేమయ్యా ఆధ్వర్యంలో డివిజన్ కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం వద్ద బుధవారం నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేసిన అనంతరం ఎంపీడీవో విజయశ్రీకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అసలే జీతాలతో పనులు చేస్తున్న తమకు మూడు నెలల నుంచి జీతాలు రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. కావున్న సంబంధిత అధికారులు వెంటనే స్పందించి తమ జీతాలు త్వరితగతిన వచ్చేలా చూడాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో టెక్నీకల్ అసిస్టెంట్లు జాంబ ,సునీత,కంప్యూటర్ ఆపరేటర్లు మీనాక్షి, రవి,ఫీల్ అసిస్టెంట్లు మందపురం కవిత,రవీందర్,మాధురి,అమీనా, కవిత,యాదగిరి, రాజయ్యా, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ అధికారులకు సన్మానం



గీసుగొండ జనవరి 29 మేజర్ న్యూస్ (సూర్య) తెలంగాణ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డు లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కార్యక్రమాలను గీసుకొండ మండలములోని పంచాయితి రాజ్,రెవెన్యూ,వ్యవసాయ,ఉపాధి హామీ శాఖల అధికారులు ,సిబ్బంది, కంప్యూటర్ ఆపరేటర్ లు సమన్వయంతో రాత్రింబవళ్ళు సర్వేలు ,డేటా ఎంట్రీల తో కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ఎంపిడిఓ వి.కృష్ణవేణీ,తహసీల్దార్ యం.డి రియాజుద్దిన్ పలువురు ఉద్యోగులను సిబ్బంది ని బుదవారం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సన్మానించారు.

ఈ సందర్భంగా ఎంపిడిఓ కృష్ణవేణి మాట్లాడుతూ నాలుగు పథకాలు విజయవంతం కావటానికి గ్రామ స్థాయి మల్టిపర్పస్ వర్కర్ లు,పంచాయితి కార్యదర్శులు,కార్యాలయ సిబ్బంది ,ఆపరేటర్ లు సహకారం అందించారని అన్నారు.తహసీల్దార్ యం డి రియాజుద్దిన్ మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ఇదే స్ఫూర్తి తో ప్రభుత్వం చేపట్టే అన్ని కార్యక్రమాలు నిబంధనల మేరకు లబ్ది దారులకు అందే విధంగా కృషి చేసి జిల్లా లో గీసుకొండ మండలాన్ని ఆదర్శ మండలంగా తీర్చిదిద్దాలని కోరారు. ఈ కార్యక్రమములో తహసీల్దార్ యం.డి రియాజుద్దిన్,ఎంపిడిఓ వి.కృష్ణవేణీ, సీఐ ఎ.మహేందర్,ఎంపీఓ ఆడేపు ప్రభాకర్, సూపర్ డెంట్ కమలాకర్, ఎపిఓ చంద్రకాంత్,ఆర్ఐ సాంబయ్య,ఎఈవోలు రజనీ,కావ్య, ఎయస్ ఓ ఉదయ శ్రీ, పంచాయితి కార్యదర్శులు,రెవెన్యూ సిబ్బంది,వ్యవసాయ శాఖ,ఉపాధి హామీ సిబ్బంది,ఈ పంచాయితి ఆపరెటర్ లు , కా లు,మల్టీ పర్పస్ వర్కర్ల లు, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ, అధ్యాపకుల సమస్యల పరిష్కారం కోసం పోరాడతాను



### సిపిఎస్, 317 జీవో బాధితులకు న్యాయం చేసేలా ప్రభుత్వాన్ని ఒప్పిస్తాను

### శాసన మండలిలో ఉపాధ్యాయుల సమస్యలు సరిగా ప్రాతినిధ్యం జరగక పోవడం బాధాకరం

### జాక్టో ఎమ్మెల్సీ అభ్యర్థి పూల రవీందర్

గోవిందరావుపేట, జనవరి 29 (మేజర్ న్యూస్ సూర్య): దశాబ్దాలుగా ఉపాధ్యాయులు అధ్యాపకులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం తాను చిత్తశుద్ధితో పోరాడుతానని జాక్టో ఎమ్మెల్సీ అభ్యర్థి పూల రవీందర్ అన్నారు. గోవిందరావుపేట మండల కేంద్రంలో బుధవారం విలేకరుల సమావేశంలో పూల రవీందర్ మాట్లాడుతూ శాసన మండలిలో ఉపాధ్యాయులు, అధ్యాపకుల సమస్యలు సరిగా ప్రాతినిధ్యం జరగడం లేదని, ఫలితంగా అనేక సమస్యలు అపరిష్కృతంగా ఉన్నాయని జాక్టో, అధ్యాపక, ఆచార్య సంఘాల ఎమ్మెల్సీ అభ్యర్థి పూల రవీందర్ అన్నారు. గతంలో శాసన మండలి సభ్యునిగా పనిచేసిన కాలంలో అనేక సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకొనిపోయి పరిష్కరించగలిగానని, ఉపాధ్యాయులకు పదవీ విరమణ వయస్సు 61 సంవత్సరంలకు పెంపు, మొదటి తెలంగాణ పిఆర్సిలో 30 శాతం ఫిట్మెంట్ సాధన, ఉద్యోగ, ఉపాధ్యాయులకు గ్రాట్యుటీ, ఫ్యామిలీ పెన్షన్ సాధించడం, కేజీబీవీ ఉపాధ్యాయినిలకు 180 రోజుల మెటర్నిటీ సెలవు సౌకర్యం వంటివి సాధించి పెట్టగలిగానని తెలిపారు.

గత ఎమ్మెల్సీ ఓటమి పాలైనప్పటికీ 6 సంలుగా ఉద్యోగ, ఉపాధ్యాయ అధ్యాపక సమాజంలోనే వుంటూ వారి పోరాటాలకు మద్దతుగా నిలిచానని, ఎప్పటికప్పుడు వారి సమస్యలు ప్రభుత్వానికి చేరవేసే ప్రయత్నం చేసానని తెలిపారు. ఫిబ్రవరిలో జరుగబోయే ఎమ్మెల్సీ ఎన్నికలలో ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్గొండ ఎమ్మెల్సీ ఉపాధ్యాయ, అధ్యాపక మిత్రులందరూ మొదటి పాదాన్యత ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. 317 జీవో వల్ల స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులకు భవిష్యత్ లో ఏర్పడే ఖాళీలలో స్థానికత ఆధారంగా బదిలీ చేయటానికి ప్రభుతాన్ని ఒప్పిస్తానని దీమా వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రోపాధ్యాయ సంఘం రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి ఆట సదయ్య, జిల్లా అధ్యక్షులు సిరుప సతీష్ కుమార్, ప్రధాన కార్యదర్శి ఏళ్ల మధుసూదన్, జిల్లా ఆర్థిక కార్యదర్శి పోరిక శంకర్, గోవిందరావుపేట మండల అధ్యక్షులు బానోత్ విజయ్, తాడ్వాయి మండల అధ్యక్షులు కందిక రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ ఉద్యోగుల వేతనాలు ఇప్పించండి

### ఎంపీడీవో కు వినతి పత్రం అందజేత



మల్హార్, 29 మేజర్ న్యూస్ సూర్య : ఉపాధి హామీ ఉద్యో గుల వేతనాలు ఇప్పించేలా చర్యలు తీసుకోవాలని ఉపాధి ఉద్యోగులు మండల కేంద్రమైన తాడిచర్ల లోని మండల పరిషత్ కార్యాలయంలో ఏపిఓ గిరి హరీష్ ఆధ్వర్యంలో బుధవారం ఎంపీడీవో శ్యాం సుందర్ కు వినతిని అందజేశారు. రాష్ట్ర ఉపాధి ఉద్యోగుల జెఏసి పిలుపు మేరకు వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఆదేశానుసారం అన్ని పనులు నిర్వహిస్తున్నా మని ప్రభుత్వం ఇటీవల ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాలుగు పథకాలలో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం విజయవంతం కావడానికి సెలవు దినం అనకుండా పని చేశామని అన్నారు. గత మూడు నెలలుగా జీతాలు లేక తమ కుటుంబాలు పడుతున్న ఆర్థిక ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్లు బొట్టు రమేష్, శేఖర్, శైలజ, సుష్మ, ఫీల్ అసిస్టెంట్లు మేడగాని రాజయ్య, సంతోష్, రవికిరణ్, సుమలత తదితరులు పాల్గొన్నారు.

## ఎనుమాముల మార్కెట్ డైరెక్టర్ గా ధనేకుల రాంబాబు



గీసుగొండ జనవరి 29 మేజర్ న్యూస్ (సూర్య): వరంగల్ ఎనుమాముల గ్రేయిన్ మా ర్కెట్ డైరెక్టర్ ర్ గా మం డలము లోని ఆనంతారం గ్రామానికీ చెందిన దనేకుల రాంబాబు ప్రభుత్వం నియ మించింది. కాగ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు,జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,జిల్లా మంత్రి కొండా సురేఖ,ఎంఎల్ఏ లు కె .అర్ నాగరాజు,రేవూరి ప్రకాశ్ రెడ్డి గార్లకు ధన్యవాదాలు తెలిపారు. కాగా పలువురు మండల కాంగ్రెస్ నాయకులు అభినందనలు తెలిపారు.

## కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నుండి వచ్చే పథకాలు

# పద్మశాలీలకు దక్కాలి



**పద్మశాలీలు సంఘటితం అయి అన్ని రంగాల్లో రాణించాలి**

**అఖిల భారత పద్మశాలీ సంఘం జాతీయ పూర్వ అధ్యక్షులు,కేంద్ర ఖాదీ చిన్న తరహా పరిశ్రమల బోర్డు పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం**

**వర్ధన్నపేటలో మండల స్థాయి పద్మశాలీ ఆత్మీయ సమావేశం**

వర్ధన్నపేట,29జనవరి(మేజర్ న్యూస్ సూర్య): కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నుండి వచ్చే పథకాలు పద్మశాలీలకు దక్కాలని,అందుకు తనవంతు కృషి చేస్తానని అఖిల భారత పద్మశాలీ సంఘం జాతీయ పూర్వ అధ్యక్షులు,కేంద్ర ఖాదీ చిన్న తరహా పరిశ్రమల బోర్డు పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం అన్నారు.బుధవారం వర్ధన్నపేట మండల కేంద్రంలోని భారతీయ నాటక కళా సమితి ప్రాంగణంలో పద్మశాలీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పెద్దూరి సంజీవ రావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన వర్ధన్నపేట మండల స్థాయి పద్మశాలీ ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిథిగా అఖిల భారత పద్మశాలీ సంఘం జాతీయ పూర్వ అధ్యక్షులు,కేంద్ర ఖాదీ చిన్న తరహా పరిశ్రమల బోర్డు పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం హాజరయ్యారు.ఈ సందర్భంగా నూతనంగా పద్మశాలీ సంఘం మండల కమిటీ,పట్టణ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం ఈగ మల్లేశం మాట్లాడుతూ పద్మశాలీలు సంఘటితం అయి అన్ని రంగాల్లో రాణించాలని కోరారు.రాష్ట్రంలో పదకొండున్నర శాతం జనాభా వున్న పద్మశాలీలకు జనాభా దమాషా ప్రకారం రాజ్యాంగబద్ధమైన పదవులను కేటాయించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.పద్మశాలీల వెనకబాటు తనానికి కారణం దైర్యం లేకపోవడమేనని ప్రతి ఒక్కరు దైర్యంగా అన్ని రంగాలలో రాణించే విధంగా చైతన్యవంతులు కావాలని పిలుపుని చ్చారు. నేడు రాష్ట్రంలో కులాల పైనే రాజకీయాలు నడుస్తున్నాయని,అహంభావాన్ని తగ్గించుకొని జాతి ఐక్యతకు కృషి చేయాలన్నారు. ఒకరికొకరు చేదోడువాదోడుగా ఉండి పరస్పర సహకారం అందించుకోవాలని ఆత్మభిమానాన్ని చంపుకోవడం కాదు ఆత్మ గౌరవం కోసం కలిసుందామని కోరారు.ఒకరికొకరు చేదోడువాదోడుగా ఉండి పరస్పర సహకారం అందించుకోవాలని సూచించారు.అందరి సహకారంతో వర్ధన్నపేటలో పద్మశాలీలకు ఫంక్షన్ హాల్ నిర్మాణం చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు.పద్మశాలీల రాజకీయ,ఆర్థిక సామాజిక అభివృద్ధికి సహకారం అందిస్తానని పేర్కొన్నారు. ఇటీవలే రాష్ట్ర కనీస వేతనాల బోర్డు సభ్యులుగా నియమితులైన బాసాని చంద్రప్రకాష్ ను ఈగ మల్లేశం ఘనంగా సన్మానించారు.అంతకుముందు పద్మశాలీ సంఘం వర్ధన్నపేట పట్టణ అధ్యక్షులుగా ఎన్నికైన పెద్దూరి రాజకుమార్,మండల అధ్యక్షులు పాశికంటి రాంచందర్ లను అతిథులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.

**సామాజిక సమీకరణతోనే బీసీలకు రాజ్యాధికారం**

కేంద్ర ఖాదీ చిన్న తరహా పరిశ్రమల బోర్డు పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం భారతదేశం,తెలంగాణలో కుల ఆధారిత సమాజం ఉందని,సామాజిక సమీకరణతోనే బీసీలకు రాజ్యాధికారం దక్కుతుందని కేంద్ర ఖాదీ చిన్న తరహా పరిశ్రమల బోర్డు పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం అన్నారు.ఫిబ్రవరి 2 న హనుమకొండ ఆరట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో బీసీ పొలిటికల్ జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించే బీసీ రాజకీయ యుద్ధభేరి భారీ బహిరంగ సభకు బీసీలు తరలిరావాలని కోరారు.స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు సాధించాలని తెలిపారు.మన ఆత్మ గౌరవాన్ని నిలుపుకుంటూ వచ్చే స్థానిక ఎన్నికల్లో బీసీలు పోటీ చేసి సింహభాగం గెలిచి బీసీల సత్తా చాటాలని పిలుపునిచ్చారు.బీసీల రాజ్యాధికార యుద్ధభేరి సభ లక్ష మందితో నిర్వహించడం జరుగుతుందని వర్ధన్నపేట నియోజకవర్గం నుండి బీసీలు భారీ సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.ఈ సమావేశంలో రాష్ట్ర కనీస వేతన బోర్డు సభ్యులు బాసాని చంద్రప్రకాష్,పద్మశాలీ సంఘం రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ ఎల్.ఎన్ దుస్సా శివశంకర్,వరంగల్ జిల్లా పద్మశాలీ సంఘం అధ్యక్షులు బాల్నే శరత్ బాబు,హన్మకొండ జిల్లా అధ్యక్షులు చంద మల్లయ్య,రాష్ట్ర అధికార ప్రతినిధి కందగట్ల నరహరి,రాష్ట్ర కార్యదర్శి మార్త సారంగపాణి,బిట్ల రవి,గాడిపెల్లి రాజేశ్వర్ రావు, కందగట్ల సంజీవ,సింధం లక్ష్మీనారాయణ,స్థానిక నాయకులు పాల్గొన్నారు.






## ప్రతీ ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

**ఓఎస్డి గీతె మహేష్ బాబా సాహెబ్**

ములుగు రూరల్, జనవరి 29 ( మేజర్ న్యూస్ సూర్య) : ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తూ, ప్రమాదాల నివారణకు కృషి చేయాలని ములుగు జిల్లా ఓఎస్డి గీతే మహేష్ బాబా సాహెబ్ పిలుపునిచ్చారు. బుధవారం ములుగులోని డిఎల్ఆర్ ఫంక్షన్ హాల్ లో ములుగు పోలీస్ శాఖ, రోడ్ ట్రాన్స్పోర్ట్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో 300 మంది వాహనాదరులకు రోడ్డు భద్రత గురించి అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ములుగు ఓఎస్డి గీతె మహేష్ బాబా సాహెబ్ హాజరై మాట్లాడుతూ వాహనదారులు తప్పకుండ రోడ్ భద్రత నియమాలు పాటించాలని, వారిపై కుటుంబం ఆధారపడి ఉన్న విషయం గుర్తుంచుకోవాలన్నారు. ములుగు జిల్లాలో జరిగిన రోడ్ ప్రమాదాలలో హెల్మెట్ లేకుండా బైక్ డ్రైవ్ చేయడం, రాంగ్ రూట్లో రావటం అదేవిధంగా త్రాగి వాహనాలు నడపటం మూలంగా జరిగినవే అని అన్నారు. ఫిబ్రవరి 1వ తేదీ నుండి స్పెషల్ డ్రైవ్ చేసి రోడ్ భద్రత నియమాలను పాటించని వారి పట్ల చట్ట ప్రకారం కఠినంగా వ్యవహరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ములుగు డిఎస్పి ఎన్.రవీందర్, ములుగు సీఐ వి.శంకర్, అర్ టివో శ్రీనివాస్, ఎస్సై వెంకటేశ్వరావు, తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన మార్కెట్ డైరెక్టర్ రుద్ర ప్రసాద్



గీసుగొండ జనవరి 29 మేజర్ న్యూస్ (సూర్య)ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ నూతన డైరెక్టర్ గా ఆకుల రుద్ర ప్రసాద్ ఎన్నికైన సందర్భంగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గీసుకొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుమ్మనపల్లి శ్రీనివాస్ ,మండల రైతు సంఘం అధ్యక్షులు చెరుపల్లి సాంబ రెడ్డి, గోదాసి చిన్న, మూడు నరసింహ,జగదీష్,జన్ను రమేష్, జన్నారపు నాగరాజు,చంద్రయపల్లి మాజీ ఉప సర్పంచ్ మారడోజ వేణు, యాదండ్ల ఐలయ్య,యూత్ నాయకులు కొమ్ముల వినయ్, నాగారం శివ తదితర నాయకులు పాల్గొన్నారు.

## సాఫ్ట్ బాల్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన గుగులోతు మధుసూదన్



స్టేషన్ ఘనపూర్, జనవరి 29,మేజర్ న్యూస్ (సూర్య): జన గామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలం శివునిపల్లి గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠ శాలలో 9 వతరగతి చదువుతున్న విద్యార్థి గుగులోతు మధుసూ దన్ అనే విద్యార్థి అండర్ 14 బాలుర విభాగంలో సాఫ్ట్ బాల్ రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రదానోపాధ్యాయుడు కుసుమ రమేష్ బుధవ తెలిపారు.గత నవంబర్ నెలలో వరంగల్ ఓసిటిలో నిర్వహించిన ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి 68 వ స్కూల్ గేమ్స్ లో బాగంగా సాఫ్ట్ బాల్ అండర్ 14 జిల్లా స్థాయి పోటీలలో పాల్గొని ప్రతిభను కనబరిచిన తమ పాఠశాల విద్యార్థి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యాడని పేర్కొన్నారు. ఈ నెల 30,31న మెదక్ జిల్లాలలోని తూప్రాన్ లో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీలలో మధుసూదన్ పాల్గొంటాడని ఫిజికల్ డైరెక్టర్ కొండ రవి తెలిపారు. విద్యార్థినీ ప్రోత్సహిస్తూ రాష్ట్రస్థాయి పోటీలలో మంచి ప్రతిభను కనబరిచి జాతీయ స్థాయికి ఎంపిక కావాలని క్రీడా పోషకులు , పూర్వ విద్యార్థుల కమిటీ అధ్యక్షుడు జొన్నల రాజేశ్వర్, ఎండి దస్తగిరి,యంజాల ప్రభాకర్,గోలి రాజశేఖర్,అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్, ఉపాధ్యాయ సిబ్బంది అభినందిచారు.

## అంతరాయం లేని విద్యుత్ సరఫరానే లక్ష్యం




ములుగు, సూర్యప్రతినిధి జనవరి 29 (మేజర్ న్యూస్ సూర్య): అంతరాయం లేని విద్యుత్ సరఫరా చేయడమే లక్ష్యంగా అధికారులు, సిబ్బంది పని చేయాలని టీజీ ఎన్పీడీసీఎల్ భూపాలపల్లి నోడల్ అధికారి బీకాం సింగ్ అధికారులకు సిబ్బందికి సూచించారు. రానున్న వేసవిలో అంతరాయం లేని విద్యుత్ సరఫరా అందించడానికి కృషి చేయాలని టిజిఎన్పీడీసీఎల్ భూపాలపల్లి నోడల్ ఆఫీసర్ బీకాం సింగ్ ములుగు డివిజన్ ఆఫీసులో బుధవారం భూపాలపల్లి, ములుగు జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్షలో మాట్లాడారు. కార్యాచరణ ప్రణాళిక మేరకు సకాలంలో పనులు పూర్తి చేయించాలన్నారు. భూపాలపల్లి సర్కిల్ పరిధిలో విద్యుత్ డిమాండ్ కు అనుగుణంగా తీసుకోవలసిన చర్యలపై చర్చించారు. ఆస్పత్రులు, ఇతర అత్యవసర సర్వీసులకు ప్రత్యామ్నాయ సరఫరాకు ఇంటలింకింగ్ వ్యవస్థను పూర్తిగా ప్రతిష్టపరచాలని ఆదేశించారు. విద్యుత్ అంతరాయాలను పరిష్కరించడానికి ఎమర్జెన్సీ టీం వాహనాలను ఉపయోగించాలని, వ్యవసాయ సర్వీసుల మంజూరు వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో ములుగు, భూపాలపల్లి అధికారులు ఎస్ఈ భూపాలపల్లి మల్చూర్ నాయక్, డిఈ ములుగు నాగేశ్వరావు, డిఈ ఎంఆర్టి సదానందం, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

# బీసీలకు రాజ్యాధికార రాజకీయ జనాభాకు తగిన వాటా బీఎస్పీ ద్వారానే సాధ్యం



బహుజన్ సమాజ్ పార్టీలు 10 కుటుంబాలు చేరిక

### ఆదివాసీలకు స్వయంపాలన ఐదవ షెడ్యూల్ పై పూర్తి ఆధిపత్యం బీఎస్పీ కలిపిస్తుంది

### బీఎస్పీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇంచార్జ్ తడికల శివకుమార్



వెంకటాపురం నూగూరు జనవరి 29, సూర్య మేజర్ న్యూస్ వెంకటాపురం మండల పరిధిలో గల ఆలుబాక గ్రామంలో బహుజన సమాజ్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం బుధవారంనిర్వహించారు. ఈ సమావేశం భద్రాచలం నియోజకవర్గం ఉపాధ్యక్షులు కుమ్మరి రాంబాబు ఆధ్వర్యంలో నిర్వహించగా ముఖ్యఅతిథిగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇంచార్జి తడికల శివకుమార్ హాజరైనారు. ఈ సందర్భంగా పార్టీలోకి ఆలుబాక గ్రామానికి చెందిన 10 కుటుంబాలను శివకుమార్ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.ఆయన మాట్లాడుతూ బహుజన్ సమాజ్ పార్టీలో చేరికలు కొత్త ఉత్సాహాన్ని ఇచ్చాయ న్నారు. ఆలుబాక గ్రామ ప్రజలు జ్ఞానం వైపు అడుగులు వేయడం మొదలైం దని కొనియాడారు. పది కుటుంబాలు పార్టీలో చేరటం శుభ పరిణామం సంతోషదాయకమని ఆ కుటుంబాలకు పార్టీ నిరంతరం అండగా ఉంటుందని తెలియజేశారు. వెంకటాపురం మండలంలో బహుజన ఉద్యమాన్ని విస్తృత పరిచేందుకు మీ చేరిక ఎంతో దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. బీసీలకు రాజకీయ అధికారం లో జనాభాకు తగిన వాటా బీఎస్పీ ద్వారానే సాధ్యం అని పేర్కొన్నారు. ఐదవ షెడ్యూల్ ఏరియాలో ఆదివాసులకు స్వయంపాలన పై పూర్తి ఆధిపత్యం బీఎస్పీ కల్పిస్తుందని తెలిపారు. అనంతరం వెంకటాపురం మండల అధ్యక్షుడిగా సొల్లేటి గణేష్ ను ప్రకటించారు. నియోజకవర్గ అధ్యక్షులు కొండా చరణ్ నియామక పత్రాన్ని అందించి అభినందించారు. వెంకటాపురం మండలం ఉపాధ్యక్షునిగా కంతి నేత్ర నంద్, మండల ప్రధాన కార్యదర్శిగా శువ్వ వెంకటేశ్వర్లు లకు బాధ్యతలు అప్పగించి నియామక పత్రాలు అందజేశారు. అనంతరం బీఎస్పీ పార్టీలో చేరిన నాయకులు గుర్రం రంగనాథ్, అడబాల నాగరాజు, ఎక్కెల వెంకటేష్, గంగిబోయిన రామచంద్ర, ప్రసాద్, కంతి రాజ్ కుమార్, సబ్కా సంపత్, గుర్రం శ్రీకృష్ణ, సున్నం విజయ్, మడి ప్రసాద్, సున్నం సాయి, రచ్చ పోషాలు,లకు అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో బిఎస్పి భద్రాచలం నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి సామల ప్రవీణ్, నియోజకవర్గ కార్యదర్శి చల్లగుండ్ల సతీష్ చౌదరి, నియోజకవర్గ సోషల్ మీడియా ఇంచార్జ్ జనగం కేశవరావు. చర్ల మండల ఉపాధ్యక్షులు చెన్నం మోహన్ రావు తదితర నాయకులు పాల్గొన్నారు.

## పేకాట రాయుళ్ల అరెస్టు



మహాదేవపూర్ (మహాముత్తారం) జనవరి 29 మేజర్ న్యూస్ సూర్య: మహాముత్తారం మండలం లోని సింగారం గ్రామ సమీపంలో పేకాట ఆడుతున్న 7 మందిని మహా ముత్తారం పోలీసులు అరెస్ట్ చేశారు. పేకాట ఆడుతున్నారని విశ్వసనీయ సమాచారం రావడంతో పోలీసులు బుధవారం సాయంత్రం దాడులు నిర్వహించారు. ఈ దాడిలో పేకాట ఆడుతున్న 7 మందిని అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి రూ.5340 నగదు స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు నిందితులపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు.



### బాధిత కుటుంబాలకు ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో

## నిత్యావసరాలు అందజేతా

రాయపర్తి, జనవరి 29(మేజర్ న్యూస్ సూర్య): మండలంలోని మైలారం గ్రామానికి చెందిన ఆశ వర్కర్ గట్ల రేణుక తల్లి సంగ అనసూర్య,బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎనగందుల మహేందర్ తండ్రి ఎనగందుల నారాయణ అనారోగ్యంతో మరణించగా బుధవారం బాధిత కుటుంబాలకు ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి సహాయంతో వేరు వేరుగా 50 కేజీల బియ్యం నిత్యవసర వస్తువులను మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి,మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి,పాక్స్ డైరెక్టర్ గబ్బేట యాకయ్య,పరుపాటి రవీందర్ రెడ్డి, బైరు యాకన్న, గుడెల్లి వెంకటయ్య,కోలా సంపత్, ఎల్లస్వామి, చిర్ర దర్గయ్య, గట్ల ప్రభాకర్, గట్ల శ్రీనివాస్₹ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమంలో కేంద్ర ప్రభుత్వాలు విఫలం

**జిల్లా అభివృద్ధికి ఐదు లక్షల కోట్లు కేటాయించాలి**

**విద్య, వైద్య రంగాలకు ప్రాధాన్యత ఇవ్వాలి**

**జిల్లాకు రైల్వే మార్గం ఏర్పాటు చేయాలి**

**గుడిసె వాసులకు పట్టాలు ఇవ్వాలి**

**సిపిఐ (ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా కార్యదర్శి బందు సాయిలు**




భూపాలపల్లి సూర్య ప్రతినిధి జనవరి 29 మేజర్ న్యూస్:ప్రజా సంక్షేమ పథకాల అమలు చేయడంలో కేంద్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయ నిజయశంకర్ భూపాలపల్లి జిల్లా సమగ్ర అభివృద్ధికి ఐదు లక్షల కోట్లు నిధులు కేటాయించాల్సిందేనని, జిల్లాలో సింగరేణి బొగ్గు బావులు, విద్యుత్ కేంద్రాలు ఉన్నాయని కావున రైల్వే మార్గం ఏర్పాటు చేయాలని, గుడిసె వాసులకు పట్టాలు ఇవ్వాలని, సకలజనుల సమస్యల పరిష్కారమే సిపిఐ(ఎం) లక్ష్యమని సిపిఐ (ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా కార్యదర్శి బందు సాయిలు అన్నారు.బుధవారం జిల్లా కేంద్రంలోని శ్రామిక భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 25వ తేదీ నుండి 28వ తేదీ వరకు సంగారెడ్డిలో జరిగిన సిపిఐ ఎం రాష్ట్ర 4వ మహాసభల్లో సిపిఐ ఎం రాష్ట్ర కార్యదర్శిగా జాన్ వెస్లి, ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. ఈ మహాసభలో రాష్ట్ర కమిటీ సభ్యునిగా తనను ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ క్రమంలో జిల్లా సమగ్రంగా అభివృద్ధి చెందాలంటే భవిష్యత్ కార్యాచరణ పై సమగ్రంగా చర్చించడం జరిగిందన్నారు. కరోనా కష్టకాలంలో మండుటెండలో ప్రజా సమస్యలపై 450 కిలోమీటర్లు పాదయాత్ర చేపట్టిన విషయాన్ని గుర్తు చేశారు. పాదయాత్రలో గుర్తించిన సమస్యలను ప్రభుత్వానికి నివేదిక అందించినట్లు తెలిపారు. జిల్లా సమస్యలపై పూర్తి అవగాహన ఉందని, ప్రధానంగా జిల్లాలోని 12 మండలాలు సమగ్ర అభివృద్ధి జరగాలంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జిల్లాకు కచ్చితంగా 5 లక్షల కోట్లు నిధులు కేటాయించాలని తెలిపారు. బొగ్గు ఉన్న ప్రతి ఏరియాలో రైల్వే మార్గం ఉందని, కానీ జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ప్రాజెక్టులు, సింగరేణి బొగ్గు బావులు, జెన్ కో, పరిశ్రమలు ఉన్నప్పటికీ రైల్వే మార్గాన్ని ఏర్పాటు చేయడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయడంతో పాటు భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం వెలిశాల గుట్టలలో ఇనుప ఖనిజం ఉందని, సిమెంట్ ఫ్యాక్టరీ కర్మాగారం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మోడీ సర్కార్ 49 కార్మిక చట్టాలను తీసుకొచ్చిందని వాటిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అసంఘటిత కార్మికులకు 26, ఫిక్స్డ్ వేతనం ఇవ్వాలని ఉపాధి హామీ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. అటవీ హక్కుల చట్టాన్ని, సమాచార హక్కు చట్టాన్ని పగడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం జమిలి ఎన్నికలకు సిద్ధపడుతుందని దాని ద్వారా రాష్ట్రాలలో పెత్తనం పెరుగుతుందన్నారఈ కార్యక్రమంలో సిపిఐ ఎం జిల్లా కమిటీ సభ్యులు వెలిశెట్టి రాజయ్య, గుర్రం దేవేందర్, పోలెం రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

## ఏకగ్రీవంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం నూతన కమిటీ ఏర్పాటు

**మండల అధ్యక్షునిగా బండి రమేష్,**

**ప్రధాన కార్యదర్శిగా దొనికని రామన్న గౌడ్**



నర్సింహులపేట జనవరి 29 సూర్య మేజర్ న్యూస్: ఏకగ్రీవంగా బీసీ సంక్షేమ సంఘం నూతన కమిటీ ఏర్పాటు. మండల అధ్యక్షునిగా బండి రమేష్, కార్యదర్శిగా దొనికేని రామన్న గౌడ్. బుధవారం మండల కేంద్రంలోని బీసీల అభ్యున్నతి కోసం బీసీలను సంఘటితం చేస్తూ మండల కేంద్రంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు మురళీధర్ సారాయి మరియు జిల్లా అధ్యక్షుడు బండారు వెంకటరమణ గారి ఆధ్వర్యంలో నరసింహుల పేట మండలం జాతీయ బిసి సంక్షేమ సంఘం నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది మండల అధ్యక్షుడిగా బండి రమేష్ గారిని ప్రధాన కార్యదర్శిగా దొనికని రామన్న గారిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.. రమేష్ మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో మండల గౌరవ అధ్యక్షుడుగా సమ్మయ్యగారు మైదం దేవేందర్, మాజీ ఉప సర్పంచ్ కర్ల నాగన్న, కొండబత్తిని జగదీశ్వర్, వడ్డేపల్లి మల్లికార్జున్ మంద రాజు సలగు వెంకటేశ్వర్లు కొరవి మండల అధ్యక్షుడు తోట లాలయ్య గారు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ను కలిసిన నూతన వరంగల్ మార్కెట్ కమిటీ చైర్మన్



వర్ధన్నపేట.జనవరి29(మేజర్ న్యూస్ సూర్య); సుబేదారి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ నియమితులైన ఎర్ర ప్రియాంక - పులి అనిల్ దంపతులు వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు కి బుక్స్ మరియు పుష్పగుచ్ఛం అందజేసి మర్యాదపూర్వకంగా కలిశారు అనంతరం ఎమ్మెల్యే నాగరాజు చైర్మన్ ఎర్ర ప్రియాంక - పులి అనిల్ కు శుభాకాంక్షలు అభినందనలు తెలియజేశారు.



## చిన్న కాళేశ్వరం సర్వే పనులను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించిన అడిషనల్ కలెక్టర్ అశోక్ కుమార్

మహాదేవపూర్ జనవరి 29 మేజర్ న్యూస్ సూర్య: జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం బొమ్మపూర్ గ్రామంలో జరుగుతున్న చిన్న కాలేశ్వరం కాలువ సర్వే పనులను బుధవారం అడిషనల్ కలెక్టర్ అశోక్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వే పనులను వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కాలువ పనుల్లో ఎటువంటి జాప్యం లేకుండా సమయానికి పూర్తి చేయాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు.అధికారుల సమన్వయంతో త్వరితగతిన సర్వే పూర్తిచేసి తదుపరి చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామస్థుల సహకారంతో కాలువ పనులు వేగంగా ముందుకు సాగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మహాదేవపూర్ తహసిల్దార్ ప్రహ్లాద్ , డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే రాములు, మండల సర్వేయర్ తదితరులు పాల్గొన్నారు.



## మాజీ మార్కెట్ చైర్మన్ ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్.



కురవి జనవరి 29,మేజర్ న్యూస్ (సూర్య ):మహబూబాబాద్ జిల్లా మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బజ్జూరి ఉమాపిచ్చిరెడ్డి ఇటీవల మోకాలి శస్త్ర చికిత్స చేయించుకున్నారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ బుధవారంఅయ్యగారి పల్లిలో వారి ఇంటికి వెళ్లి పరామర్శించి ఆరోగ్య స్థితి గతులను అడిగి తెలుసుకున్నారు.కార్యక్రమం లో బి ఆర్ ఎస్ యూత్ రాష్ట్ర నాయకులు గుగులోత్ రవినాయక్, ఆలయ కమిటీ మాజీ చైర్మన్ రాజునాయక్, అయ్యగారిపల్లి మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి,కురవి మేజర్ గ్రామపంచాయతి వార్డు మెంబర్స్ ఇరుగు వెంకన్న,ఆమెడ మల్లికార్జున్,బుడిగె లక్ష్మయ్య,మోహనచారి ,చిట్టెపు రెడ్డి వెంకట్ రెడ్డి గొళ్లమూడి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.


## తెలంగాణ రాష్ట్ర స్థాయి పోలీస్ క్రీడోత్సవాల్లో మానుకోట జిల్లాకు బంగారుపతకం

### -మెరిసిన బంగారు తేజం

### -10 కిలోమీటర్లు 34 నిమిషాల్లో

### -అభినంధించిన జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్





మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,జనవరి 29,మేజర్ న్యూస్(సూర్య): మహబూబాబాద్ జిల్లా పోలీస్ శాఖలో ఏఆర్ కానిస్టేబుల్ గా పనిచేస్తున్న లింగన్న కరీంనగర్ లో జరుగుతున్న మూడవ తెలంగాణా రాష్ట్ర పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ లో పది కిలోమీటర్ల పరుగుపందెంలో బంగారు పతకాన్ని గెలుచుకున్నారు. కేవలం 34నిమిషాల్లోనే పది కిలోమీటర్ల పరుగును పూర్తి చేసి బంగారు పతకాన్ని సాధించారు.విజేతగా నిలిచిన ఏఆర్ కానిస్టేబుల్ లింగన్నను మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్ ఐపిఎస్ అభినందించారు.

# భీమదేవరపల్లిలో ఎంజెపి విద్యార్థుల క్షేత్ర పర్యటన






## ములుకనూరు డెయిరీ, సహకార సంఘాన్ని సందర్శించిన విద్యార్థులు

భీమదేవరపల్లి, జనవరి 29(మేజర్ న్యూస్ సూర్య):హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో కమలాపూర్ మహాత్మ జ్యోతిబాపూలే బీసీ సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల విద్యార్థులు బుధవారం క్షేత్ర పర్యటన చేశారు. ఈ సందర్భంగా ములుకనూరు మహిళ స్వకృషి పాల డెయిరీ, రైతు సహకార గ్రామీణ బ్యాంక్, జిన్నింగ్ మిల్, విత్తనోత్పత్తి కేంద్రాన్ని సందర్శించారు. విద్యార్థులకు ప్రొజెక్టర్ ద్వారా ములుకనూరు గ్రామీణ బ్యాంకు నేపథ్యాన్ని, డెయిరీ సాధించిన ప్రగతి, పాల ఉత్పత్తిలో పురోగతిని వివరించారు. కొత్తపల్లి గ్రామంలో విత్తనోత్పత్తి కేంద్రాన్ని సందర్శించి, ఉత్పత్తి ప్రక్రియను, ప్యాకింగ్ తదితర విషయాలను విద్యార్థులు పరిశీలించారు. అనంతరం ఎం జె పి బాలుర గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ తాడూరి రవీందర్ మాట్లాడుతూ పీఎం శ్రీ పథకంలో పాఠశాల ఎంపికైనందున విద్యార్థులను క్షేత్ర పర్యటనకు తీసుకొచ్చినట్లు తెలిపారు. దీనిద్వారా విద్యార్థులకు గ్రామీణ నేపథ్యం, రైతుల పరస్పర సహకారం, ఆర్థిక పావలంబన పై అవగాహన తీసుకురావడానికి ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయన్నారు. సుమారు 700 మంది విద్యార్థులు, 30 మంది ఉపాధ్యాయులు ఈ క్షేత్ర పర్యటనలో పాల్గొన్నట్లు చెప్పారు.

# ట్రాఫిక్ నియమాలు,జాగ్రత్తలపై అవగాహన





మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జనవరి 29,మేజర్ న్యూస్ (సూర్య ):రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకొని మహబూబాబాద్ పట్టణంలోని కురవి గేట్ క్యాబ్స్ అండ్ డీసీఎం అసోసియేషన్ మహబూబాబాద్ వద్ద డ్రైవర్స్ కి రోడ్ సేఫ్టీ భద్రత ట్రాఫిక్ నియమాలు పాటించవలసిన జాగ్రత్తలపై జిల్లా రవాణా శాఖ అధికారులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.డిఫెన్సివ్ డ్రైవింగ్, పొగ మంచు లో డ్రైవింగ్ చేసేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు, ఓవర్లోడ్ వలన జరిగే ప్రమాదాలు, వాహనాలకు ఉండవలసిన పాత్రలు, ట్రాఫిక్ నిబంధనలు పక్కగా పాటించడం, ట్రాఫిక్ సిగ్నల్ అనుసరించడం, రోడ్డు ప్రమాదాల నివారణకు పక్కాగా పాటించవలసిన అంశాలు సీట్ బెల్ట్, హెల్మెట్ ధరించడం, జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు, తేదీ జనవరి 1 నుండి 31, వరకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.ప్రతీ ఒక్కరు బాధ్యతయూతంగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్స్ సాయిచరణ్, వెంకట్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో ఆటో డీసీఎం క్యాబ్స్ మోటార్ యూనియన్ డ్రైవర్స్ అండ్ ఓనర్స్ తదితరులు పాల్గొన్నారు.

# నర్సరీలను పరిశీలించిన ఎంపీడీవో పెద్ది ఆంజనేయులు





## ఖాళీ బ్యాగులలో వెంటనే విత్తనాలు వేయాలి

## 100 శాతం మొక్కలు బ్రతికి ఉండేలా చూడాలి

పరకాల రూరల్ జనవరి 29 మేజర్ న్యూస్: పరకాల మండలం 10 గ్రామాల నర్సరీలలో ఖాళీ బ్యాగులు లేకుండా స్థానిక విత్తనాలు వేసి 100 శాతం మొక్కలు బ్రతికి ఉండేలా చూసుకోవాలని పరకాల మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు అన్నారు. బుధవారం మండలంలోని పైడిపల్లి.నాగారం.లక్ష్మీపురం.వెంకటాపురం.హై బోత్ పల్లి. గ్రామాలలోని నర్సరీలను ఎంపీడీవో పెద్ది ఆంజనేయులు ఏపీవో ఇందిర పరిశీలించారు. ఈ సందర్భంగా వారు పంచాయతీ కార్యదర్శులకు ఫీల్డ్ అసిస్టెంట్లకు సూచనలు ఇచ్చారు. నర్సరీలలో ఖాళీ బ్యాగులు లేకుండా స్థానిక విత్తనాలు వేసి మొలకెత్తిలా చర్యలు చేపట్టాలని ఎండల తీవ్రత పెరుగుతున్నందున నర్సరీపై షేర్ నెట్ వేయాలని తెలియజేశారు. అనంతరం పలు అంగన్వాడి సెంటర్ లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అంగన్వాడి పిల్లలు తింటున్న ఆహారాన్ని మరియు రికార్డులను పరిశీలించారు. లక్ష్మీపురం గ్రామంలో నూతనంగా నిర్మాణం పనులు చేపడుతున్న గ్రామపంచాయతీ భవనాన్ని పరిశీలించి నాణ్యత పరిణామాలతో నిర్మించాలని తగు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు దినేష్. రిజ్వానా. ఫీల్డ్ అసిస్టెంట్లు గడ్డం కోమల. పల్లె వెన్న చిరంజీవి. సిలివేరు బాబు .మరియు సీనియర్ మెట్లు గడ్డం విజయ్. గొట్టే వివేక్. మరియు వన సేవకులు పాల్గొన్నారు

# వ్యవసాయ యాంత్రీకరణ పథకం ఎక్కడ



### 75 కోట్ల పైలట్ ప్రాజెక్టు వ్యవసాయ యాంత్రీకరణ పథకాన్ని నిలుపుకోలేని అసమర్థులు

### నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి

నర్సంపేట, జనవరి 29, మేజర్ న్యూస్ (సూర్య):నర్సంపేట నియోజకవర్గం రైతుల కోసం 75 కోట్లతో నేను ఎమ్మెల్యేగా ఉన్నా టైంలో వ్యవసాయ యాంత్రీకరణ పైలెట్ ప్రాజెక్టును తీసుకొస్తే ఇప్పుడు ఆ ప్రాజెక్టు ఎక్కడ,రైతుల ఆశను అడియాశలు చేసిన ప్రభుత్వం అని గెలిచిన నాయకుల గురించి ఉద్దేశించి అన్నారు మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి. ఈ సందర్భంగా మాట్లాడుతూ 15 కోట్ల రూపాయలను వ్యవసాయ పరికరాల కోసం రైతులు డి డి లు ఇస్తే మిగిలిన 60 కోట్ల రూపాయలను ప్రభుత్వం రైతులకు వ్యవసాయ పరికరాల కోసం నిధులు విడుదల చేసి రైతులను ఆదుకోవాలని ఇప్పుడున్న కాంగ్రెస్ వ్యవసాయ శాఖ మంత్రిని, స్థానిక ఎమ్మెల్యేను డిమాండ్ చేశారు. తెలంగాణలో ఎక్కడా లేని విధంగా పైలట్ ప్రాజెక్టు నర్సంపేట నియోజకవర్గంలో 51 వేల మంది రైతాంగానికి 75 కోట్ల అందించే 161 రకాల ఎం ఎన్ సి కంపెనీల గుర్తింపు పొందిన యంత్రాలను రైతులు కోల్పోవడం దురదృష్ట కరం. రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయ యాంత్రీకరణ పథకం తీసుకురావడం హర్షనీయమే కానీ నర్సంపేట నియోజకవర్గానికి రావలసిన 60 కోట్ల రూపాయలను స్థానిక ఎమ్మెల్యే అడగకపోవడం చాలా బాధాకరం.ఆనాడు జిల్లా కలెక్టర్ నోడల్ అధికారిగా ఉండగా డీలర్లతోనే కాకుండా డైరెక్ట్ తయారీ కంపెనీలు పాల్గొనే విధంగా ఈ స్కీమును తీసుకురావడం జరిగింది.అంత ట్రాన్స్పరెంట్ గా ఆన్లైన్ టెండర్స్ ద్వారా 50% సబ్సిడీతో రైతులకు వ్యవసాయానికి అవసరమైన పనిముట్ల కొనుగోలు కోసం ఈ స్కీమును తీసుకొస్తే వ్యతిరేకించిన నాయకులు నేడు అదే పద్ధతులలో వ్యవసాయ యాంత్రిక పరికరాలను అందిస్తామని చెప్పడం వారి తెలివితేటలు ఏ పాటివో అర్థం అవుతుంది.గత ప్రభుత్వం మంజూరు చేసిన 60 కోట్ల రూపాయలను వ్యవసాయ యాంత్రికరణ కోసం విడుదల చేయాలని లేనియెడల రైతులే మీకు గుణపాఠం చెప్తారని అన్నారు మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి.

# మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన నాగుర్ల



మొగుళ్లపల్లి జనవరి 29 మేజర్ న్యూస్ (సూర్య ) మొగుళ్ల పల్లి మండల కేంద్రంలోని ఆరేపల్లి లో లడే రాజేశ్వరరావు అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం సాయంత్రం మృతి చెందగా ఈ విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోషన్ కమిషన్ మాజీచైర్మన్ నాగూర్లవెంకటేశ్వరరావు బుధవారం కుటుంబాన్ని పరామర్శించి, రాజేశ్వర్ రావు భౌతికాయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. ములుగు లో ఏ ఆర్ ఎస్సైగా పనిచేస్తున్నా ఆయన కొడుకు లడే లింగారావును ఓదార్చారు. ఆయన వెంట జనగామ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, చిట్యాల మాజీ మార్కెట్ చైర్మన్ కొడారి రమేష్, జెండా రాజేష్, మొగుళ్ళపల్లి మాజీ సర్పంచ్ ధర్మారావు, టిఆర్ఎస్ నాయకులు లక్ష్మణ్, గుడిమల్ల రమేష్,ఆరే సంఘం నాయకులు పాల్గొన్నారు.

# దళితున్ని దూషించిన వ్యక్తి పై ఎస్సి ఎస్ టి కేసు నమోదు చెయ్యాలి



### - ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు సోమారపు లింగయ్య డిమాండ్

### - లేకుంటే దళిత సంఘాలతో ఐక్యంగా ఉద్యమిస్తాం

దంతాలపల్లి జనవరి29(సూర్య మేజర్ న్యూస్) మండల కేంద్రముకు చెందిన గుడిశాల కృష్ణ దంపతులపై మాజీ ఎంపీటీసీ అహంకార పూరితంగా ధళిత కుటుంబాన్ని చులకన భావంతో తులనాడి వారి కుటుంబం లో గొడవలు రేపి వారి కుటుంబాన్ని విచ్చిన్నం చేసే విదంగా అవమానించిన వ్యక్తి పై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించాల ని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు సోమారపు లింగయ్య మాదిగ అన్నారు ఘటన పై పోలీసులు ఇంత వరకూ చర్యలు తీసుకోకుండా జాప్యం చెయ్యడం తగదని అన్నారు, స,అణగారిన వర్గాల ఆత్మ గౌరవం కాపాడడం కోసం మరియు వారి రక్షణ కోసం ఎస్సీ ఎస్టీ ఎట్రాసిటి చట్టాలను రూపొందించడం జరిగింది అని కానీ నేడు దంతాలపల్లి మండల లో మాత్రం అంబేద్కర్ ఆశయాలను తుంగలో తొక్కుతూ ధళితుల ఆత్మ క్షోభించేలా పోలీసులు వ్యవహరిస్తున్నారు అని, ఎస్సీ ఎస్టీ అట్రాసిటి చట్టాలను అమలు చేయడం లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.తక్షణమే ధళిత కుటుంబాన్ని అవమానకరంగా దూషించిన మాజీ ఎంపిటీసి తదితరులపై ఎస్సీ ఎస్టీ కేసైనందున వారిపై సామాగ్రా విచారణ జరిపి వారిని జైలుకు పంపించాలని ధళితులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో ధళిత జాతి మొత్తం ఏకతాటిపైకి వచ్చి పెద్ద ఎత్తున ఆందోళనకు సిద్ధంగా ఉన్నామనిఅన్నారు .ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి మధు మండల సలహాదారుడు యాసారపు కమలాకర్, ఎం ఎస్ ఎఫ్ మండల అధ్యక్షుడు కామ పరశురాములు, మండల కమిటీ నాయకులు భరత్ తదితరులు పాల్గొన్నారు....

# ఎమ్మెల్యే ను మర్యాద పూర్వకంగా కలిసిన మార్కెట్ నూతన చైర్మన్



వరంగల్ ప్రతినిధి జనవరి29 మేజర్ న్యూస్ (సూర్య)వరంగల్ ఎనుమాముల వ్యవసాయ కమిటీ మార్కెట్ నూతన చైర్మన్ గా నియమితులైన ఎర్ర ప్రియాంక-పులి అనిల్ లు హనుమకొండ సుబేదారి లోని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు క్యాంపు కార్యాలయం లో మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ నియమితులు కాపాడటానికి అన్ని విధాల సహాయ సహకారాలు అందించిన ఎమ్మెల్యే కు బుక్స్,పుష్పగుచ్చం అందజేసి సంతోషం వ్యక్తం చేశారు.అనంతరం ఎమ్మెల్యే నాగరాజు ఛైర్మన్ ఎర్ర ప్రియాంక - పులి అనిల్ లకు శు భాకాంక్షలు, అభినందనలు తెలియజేశారు.

# నేడు నిరసనకార్యక్రమం ను జయప్రదం చేయాలి

### బి ఆర్ ఎస్ కురవి మండల అధ్యక్షులు తోట లాలయ్య.

కురవి జనవరి 29,మేజర్ న్యూస్ (సూర్య ):తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమై, రైతులను,ప్రజలను నిలువునా మోసంచేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రికి,ప్రభుత్వానికి కనువిప్పు కలిగేలా నేడు కురవిమండలకేంద్రంలో మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేసే కార్యక్రమం కలదని కార్యక్రమానికి జిల్లా,మండల ముఖ్య నాయకులు,గ్రామ పార్టీ అధ్యక్షులు,వివిద గ్రామాల మాజీ సర్పంచులు,ఎంపీటీసీలు ముఖ్య నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని బి.ఆర్.ఎస్ కురవి మండల అధ్యక్షులు తోట లాలయ్య పిలుపు నిచ్చారు.

## బండి సంజయ్ బేషరుతుగా క్షమాపణ చెప్పాలి

మొన్న ఇందిరా గాంధీ పైనేడు గద్దర్ పై అనుచిత

వ్యాఖ్యల పట్ల మండిపాటు

కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పచ్చునూరి కరుణాకర్



భీమదేవరపల్లి, జనవరి 29(మేజర్ న్యూస్ సూర్య):ప్రజా యుద్ధనౌక గద్దర్ కు పద్మశ్రీ అవార్డులు ఎట్లా ఇస్తాం.. ఆయన మా కార్యకర్తలను చంపించాడు అని అనుచితంగా మాట్లాడిన కేంద్ర మంత్రి బండి సంజయ్ బేషరుతుగా క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పచ్చునూరి కరుణాకర్ డిమాండ్ చేశారు. బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. గద్దర్ తెలంగాణ ఉద్యమంతో పాటు అనేక ఉద్యమాల్లో ముందు నడిచి నిలబడ్డాడని, తన విలువైన జీవితాన్ని ప్రజల కోసం దారపోశాడని, అలాంటి మహా కళాకారుడి మీద అబండాలు వేయడం బండి సంజయ్ కి తగదన్నారు. కేంద్రమంత్రి బండి సంజయ్ వ్యాఖ్యలు సిగ్గుచేటని, ఆయన తక్షణమే వ్యాఖ్యలను ఉపసంహరించుకొని బహిరంగంగా క్షమాపణలు చెప్పాలన్నారు. గద్దర్ భావజాలం గూర్చి మాట్లాడే అర్హత బండి సంజయ్ కి లేదని ఆరోపించారు. తెలంగాణ ఉద్యమానికి గద్దర్ గళం తోడైందని, ప్రజల కోసమే ఆయన పనిచేశాడని పేర్కొన్నారు. మొన్న ఇందిరాగాంధీ పై, నేడు గద్దర్ పై అనుచితంగా మాట్లాడిన బండి సంజయ్ ని కేంద్రమంత్రి పదవి నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు.

## ఏనుమాముల గ్రేన్ మార్కెట్ కు ఇద్దరు డైరెక్టర్లు

ధర్మసాగర్ వారే.





ధర్మసాగర్ డిసెంబర్ 29 (మేజర్ న్యూస్) ఆసియా ఖండంలోని రెండవ అతిపెద్ద మార్కెట్ గా పేరుగాంచిన ఏనుమాముల గ్రీన్ మార్కెట్ కు ధర్మసాగర్ గ్రామానికి చెందిన ఇరువురు డైరెక్టర్లుగా నియమితులయ్యారు. బుధవారం డైరెక్టుగా నియమితులైన బొడ్డు ప్రదీప్ కుమార్ మొహమ్మద్ సాబేరలు సంతోషం వ్యక్తం చేశారు. తమ నియామకానికి సహకరించిన మాజీ డిప్యూటీ సీఎం, స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ శాసనసభ్యులు కడియం శ్రీహరికి వారు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా బొడ్డు ప్రదీప్ మాట్లాడుతూ తమపై ఎంతో నమ్మకం ఉంచిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి, స్థానిక నాయకులకు ఎప్పుడు రుణపడి ఉంటామని తెలిపారు. ధర్మసాగర్ మండల కేంద్రానికి చెందిన ఇరువురికి మార్కెట్ కమిటీలో స్థానం కల్పించి డైరెక్టర్లు గా నియమించినందుకే మండల ప్రజలకు , రైతులకు సేవ చేసుకోవడానికి మాకు దొరికిన అవకాశంగా భావిస్తామని తెలిపారు.

# అంగరంగ వైభవంగా

# బాలవికాస మహిళ రాష్ట్రస్థాయి మహాసభ






## సుస్థిర వ్యాపార మహిళా వికాసం నినాదంతో మార్మోగిన బాలవికాస రాష్ట్రస్థాయి మహిళా మహాసభ

కాజీపేట జనవరి 29 మేజర్ న్యూస్ (సూర్య) కాజీపేట లోని ఫాతిమా నగర్ ప్రాంతంలో గల బాల వికాస ఆధ్వర్యంలో సుస్థిర వ్యాపారం – మహిళా వికాసం అనే అంశంపై సుమారు 3000 మంది మహిళలతో రాష్ట్ర స్థాయి మహాసభను స్థానిక బాలవికాస పీపుల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్ లో బుధవారం అట్టహాసంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి 8 జిల్లాల నుండి 3000 మంది మహిళా లీడర్లు హాజరయ్యారు. బాలవికాస మహిళా అభివృద్ధి పథక మేనేజర్ లత సారథ్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాల వికాస వ్యవస్థాపకురాలు శ్రీమతి బాల తెరిసా (బాలమ్మ), జింగ్రాస్ కెనడా నుండి ఆన్లైన్లో మాట్లాడుతూ : బాలవికాస ఒక గొప్ప లక్ష్యంతో మహిళా సాధికారత కార్యక్రమాన్ని 32 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేశామన్నారు. మన నిరంతర శిక్షణల ద్వారా ఏంతో మంది మహిళలు తమ కాళ్ళపైన తాము నిలబడుతూ కుటుంబాన్ని ఆర్థిక పురోగతి వైపు తీసుకెళ్లడంలో బాలవికాస కీలక పాత్ర పోషించారని అన్నారు. ఆర్థికంగా అభివృద్ధి చెందిన మహిళలు తోటి మహిళల వృద్ధికి తోడ్పాటును అందించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి హాజరైన వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య మాట్లాడుతూ ఇంత మంది మహిళలను ఆర్థికంగా అభివృద్ధి పరచడానికి చెయ్యిపట్టుకొని ముందుకు నడిపిస్తున్న బాలవికాసకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ. మహిళలు ఎక్కడుంటే అక్కడ సంతోషముంటుందని తెలిపారు. సాధారణంగా మహిళలు ఇంటి నుండి బయటకి రావడానికి అంతగా ఇష్టపడరు కానీ, ఇంతమంది మహిళలు సొంత ఖర్చులతో ఈ మీటింగ్ కి రావడాన్ని చుస్తే బాలవికాస పథకాల యొక్క ఫలితాలు మరియు నిర్వహణను కొనియాడారు. మహిళా అభివృద్ధి అంటే కేవలం ఆర్థిక అభివృద్దే కాదని, ఆరోగ్య పరంగా అభివృద్ధి చెందినప్పుడే సంపూర్ణ అభివృద్ధి అవుతుందని వారు అన్నారు. కొన్ని వేల గ్రామాల్లో ఎన్నో రకాల అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్న బాలవికాస మహిళా ఆరోగ్యపరమైన కార్యక్రమాలు చేస్తే చాలా బాగుంటుందని విజ్ఞప్తి చేశారు. అనంతరం వ్యాపార రంగాల్లో రాణించిన నలుగురు మహిళలకి బాలవికాస మహిళా ఔత్సాహిక వ్యాపార సాఫల్య పురస్కారం-2024 బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. వరంగల్ పశ్చిమ నియోజికవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ... మహిళా సాధికారత సాధిస్తే ఆ కుటుంబం సాధికారత సాదిస్తుందని అన్నారు. తెలంగాణా సీఎం రేవంత్ రెడ్డి కూడా ప్రభుత్వ పరంగా మహిళలను అభివృద్ధి పరచాలనే ఉద్దేశంతో అనేక కార్యక్రమాలు ప్రభుత్వ పరంగా చేస్తున్నారని అన్నారు. మహిళలు ఎక్కడ కూడా ఆత్మ విశ్వాసం కోల్పోకుండా అన్ని రంగాల్లో ముందుండాలని సూచించారు. మహిళలు ఎందులోనూ తక్కువ కాదని, పురుషులతో సమానంగా వ్యాపారాల్లో అభివృద్ధి సాధించాలని సూచించారు. దీనికి ఉదాహరణ మన జిల్లా అధికారులు, నాయకులు మహిళలే అని, రాణి రుద్రమ స్ఫూర్తితో అటు చదువులో ఇటు రాజకీయాల్లో రాణిస్తున్నారని తెలిపారు. బాలవికాస ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సింగారెడ్డి శౌరీ రెడ్డి మాట్లాడుతూ... ప్రతీ మహిళను లక్షాధికారిని చేసి, మహిళలను మహారాణులుగా మార్చడమే బాలవికాస ప్రధాన ద్యేయమన్నారు. సమాజంలో వ్యాపారం రెండు రకాలుగా చేయొచ్చని మొదటిది ప్రజల ఆశలకు అనుగుణంగా వ్యాపారం చెస్తే, రెండోది సమాజంలో సమస్యలపైనా వ్యాపారం చేయొచ్చని అన్నారు. ఇప్పటికే మన బాలవికాస మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, వారికి ప్రత్యేక వ్యాపార శిక్షణకు హైదరాబాద్ లో 20 ఎకరాలలో సామాజిక వ్యాపార కేంద్రాన్ని కూడా నిర్మించామని తెలిపారు. అడిషనల్ డి ఆర్ డి ఏ సుధీర్ మాట్లాడుతూ : మహిళా వికాసానికి బాలవికాస చేస్తున్న కృషిని అభినందించారు. మహిళా సాధికారతకు ప్రభుత్వం శక్తివంచన లేకుండా అనేక కార్యక్రమాలు రూపొందించిందని తెలిపారు. మహిళలు పెద్ద కళలు కనాలని వాటి సాధికారతకు అడుగులు వేయాలని సూచించారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం 22 వేల కోట్ల రూపాయలను ఈ మార్చ్ లోపు మహిళల వ్యాపారాభివృద్ధికి లోన్ల రూపంలో అందించాలని బ్యాంకర్లకు సూచించిందని అన్నారు. మహిళ వ్యాపారానికి ఎన్నో అవకాశాలు ఉన్నాయని, మహిళలు కంఫర్ట్ జోన్ నుండి బయటకి వచ్చి వ్యాపారాన్ని ప్రారంభిస్తే కచ్చితంగా సక్సెస్ అవుతారని సూచించారు.

ఈ కార్యక్రమంలో డి పి ఎం అనిల్, డి ఎం ఎం రజితా, జనవికాస అధ్యక్షులు లూర్దు మర్రెడ్డి, బోర్డు మెంబెర్ డాక్టర్ హరీష్, డైరెక్టర్లు రాహుల్, సునీతా రెడ్డి, మేనేజర్లు ప్రతాప్ రెడ్డి, ఫ్రాన్సిస్ రెడ్డి, తిరుపతి, మంజుల, శోభా, శివరాం, మధుసూదన్ రెడ్డి, మోసెస్, ప్రదీప్, విజేందర్ మరియు బాలవికాస సిబ్బంది పాల్గొన్నారు.

# సేఫ్ డ్రైవ్ సేవ్ హెల్త్ -డి.ఎస్.పి కృష్ణ కిషోర్




## రోడ్డు భద్రత మహోత్సవాలు

## వాహనదారులకు ఆహ్వాన సదస్సు

మరిపెడ,జనవరి 29,మేజర్ న్యూస్(సూర్య): సేఫ్ డ్రైవ్ సేవ్ హెల్త్ అని రోడ్డు భద్రత మహోత్సవాల సందర్భంగా తొర్రూర్ డిఎస్పి కే.కృష్ణ కిషోర్ అన్నారు.బుధవారం ట్రాఫిక్ నియమాలు నిబంధనలు జాగ్రత్తలపై ఆహ్వాన సదస్సు,బైక్ ర్యాలీ నిర్వహించారు.అనంతరం వాహనాదారులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవ్ చేయకూడదని,డ్రంక్ అండ్ డ్రైవ్ చేసి ప్రమాదాలకు గురి కావొద్దు అన్నారు.ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ట్రాఫిక్ రూల్స్ పాటించి పోలీస్ శాఖకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మరిపెడ సీఐ రాజకుమార్,ఎస్సైలు సతీష్,సంతోష్,సిరోల్ ఎస్సై నగేష్,వాహనదారులు తదితరులు పాల్గొన్నారు

# లక్ష డప్పులు.. వేల గొంతుల ప్రదర్శనకు విరాళాల సేకరణ



భీమదేవరపల్లి, జనవరి 29(మేజర్ న్యూస్ సూర్య):ఫిబ్రవరి 7న హైదరాబాదులో నిర్వహించ తలపెట్టిన లక్ష డప్పులు.. వేల గొంతులు కార్యక్రమానికి గ్రామాల్లో సన్నాహక సమావేశాలు, విరాళాల సేకరణ చేపట్టారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముత్తారంలో బుధవారం డప్పులతో ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. గ్రామాల్లో మాదిగ డప్పు కళాకారులతో కమిటీలు ఏర్పాటు చేస్తున్నారు. మాదిగ ఉప కులాల నుంచి పెద్ద సంఖ్యలో కార్యక్రమానికి తరలిరావాలని కోరుతున్నారు. అన్ని వర్గాల మద్దతు కూడగడుతున్నారు. ఈ కార్యక్రమంలో రేణికుంట్ల ప్రసాద్, కడారి ఆదాం, దేవరాజు శంకర్, బుగ్గ సుధీర్, కడారి మొగిలి, తాడూరి చిరంజీవి, మ్యాక రాజు, బుసుమల్ల రాజు, ప్రభాస్, కడారి శ్రీను, విజేత, స్టీవెన్, బాబు, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# పదోన్నతి పొందిన రషీద్ కు ఘన సన్మానం



భీమదేవరపల్లి, జనవరి 29(మేజర్ న్యూస్ సూర్య):కరీంనగర్ జిల్లా పట్టు పరిశ్రమ శాఖలో అసిస్టెంట్ డైరెక్టర్ గా పదోన్నతి పొందిన ఎండి రషీద్ ను కొత్తపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి మండల సురేందర్ ఘనంగా సన్మానించారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ లోని ఆయన నివాసంలో బుధవారం కలిసి అభినందించారు. పట్టు పరిశ్రమ శాఖలో చిన్న స్థాయి ఉద్యోగిగా చేరి, నేడు జిల్లా అధికారిగా అంచలంచెలుగా ఎదిగిన ఆయన కృషిని కొనియాడారు. ఒక మారుమూల గ్రామంలో జన్మించి చిన్న స్థాయి ఉద్యోగిగా జీవితం ప్రారంభించిన ఆయన సతీమణి శుక్రా కూడా ఏఎన్ఎం గా ఉత్తమ సేవలందిస్తూ రాష్ట్రపతి పురస్కారాన్ని అందుకున్నట్లు గుర్తు చేశారు. ఇందులో రాగం రమేష్, లింగు స్వామి, నాగుల మహేష్, చంద్రశేఖర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## మానవత్వాన్ని చాటుకున్న డఫోడిల్స్ పాఠశాల అధినేత

## రోడ్డు ప్రమాదంలో గాయాలైన విద్యార్థుల తండ్రి కుటుంబానికి

## రూ.25 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేత

## హర్షం వ్యక్తం చేస్తున్న పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు



నర్సంపేట, జనవరి 29, మేజర్ న్యూస్ (సూర్య):నర్సంపేట కేంద్రంలోని డఫోడిల్స్ పాఠశాలలో చదువుతున్న అయాన్, అర్మన్ విద్యార్థుల తండ్రి జావిద్ కుటుంబానికి ఆ పాఠశాల కరస్పాండెంట్ చింతల నరేందర్ రూ.25 వేలు ఆర్థిక సహాయాన్ని అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. ఓ ప్రయివేట్ కళాశాలలో పని చేస్తున్న జావిద్ రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలు అయ్యి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్నాడు విషయం తెలుసుకున్న డఫోడిల్స్ పాఠశాల కరస్పాండెంట్ చింతల నరేందర్ మనస్సు చలించిపోయి ఆ కుటుంబానికి ఆర్థికంగా ఇరవై ఐదు వేల రూపాయలు అందించి బాసటగా నిలిచారు. ప్రైవేటు పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థుల వద్ద పీడించి ఫీజులను వసూలు చేస్తుంటారు కానీ డఫోడిల్స్ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థుల తండ్రి ఆపదలో ఉన్నాడని తెలిసి తనకు ఆర్థిక సాయం చేయడంతో ఆ పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్రమం లో పాఠశాల సెక్రటరీ సాయి కీర్తన రోహిత్ , ప్రధానోపాద్యాయులు అజీముద్దీన్, ఉప ప్రధానోపాధ్యాయులు సి. హెచ్ రీటా,శశికల,హెచ్. ఆర్. డి విజయలక్ష్మి ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# గద్దర్ పై కపట ప్రేమ చూపిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం



నర్సంపేట,జనవరి29, మేజర్ న్యూస్ (సూర్య):కాంగ్రెస్ ప్రభుత్వం గద్దర్ పై కపట ప్రేమ చూపిస్తుంది అని ఆరోపించారు బి జె పీ పార్టీ పట్టణ అధ్యక్షుడు గూడూరు సందీప్. బుధవారము రోజున నర్సంపేట పట్టణ కేంద్రంలోని అమరవీరుల స్థూపం దగ్గర భారతీయ జనతా పార్టీ నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ ఆధ్వర్యంలో మంగవారం రోజున కాంగ్రెస్ పార్టీ నాయకులు కేంద్ర హెూం సహాయక శాఖ మంత్రి భారతీయ జనతా పార్టీ నాయకులు బండి సంజయ్ కుమార్ దిష్టిబొమ్మను దహనం చేసిన సంఘటనను నిరసిస్తూ వారి మొండి వైఖరిని ఎండగడుతూ కాంగ్రెస్ పార్టీ సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన తెలియచేశారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు సందప్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలు 66 అబద్ధాల హామీలతో గద్దెనెక్కి ఏ ఒక్క హామీని నెరవేర్చకుండా ప్రజలను మభ్యపెడుతున్నారు అని అన్నారు. ఎస్సీ వర్గీకరణ కోసం కృషి చేసిన మందకృష్ణ మాదిగకు కేంద్ర ప్రభుత్వం గుర్తించి పద్మశ్రీ అవార్డు ఎంపిక చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం జీర్ణించుకోలేక పోతున్నారు. పుట్టినప్పటి నుండి చచ్చే వరకు ఓటు వేయని వ్యక్తి ప్రజాస్వామ్యాన్ని నమ్మని వ్యక్తి గద్దర్. అలాంటి వ్యక్తికి పద్మశ్రీ ఎలా ఇస్తారు అని అడిగిన బండి సంజయ్ దిష్టి బొమ్మను దహనం చేయడం సిగ్గుచేటు అని అన్నారు. గద్దర్ మీద వున్న 35 కేసులు కాంగ్రెస్ పార్టీ పెట్టినవి కదా అని ప్రశ్నించారు . ఈ ప్రభుత్వం అసమర్థ ప్రభుత్వం. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం తన మొండి వైఖరిని మార్చుకుని ఇచ్చిన హామీలను నెరవేర్చాలని లేని యెడల ప్రజలే తిరగబడుతారు అని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గం కన్వీనర్ వడ్డేపల్లి నరసింహారాములు,కట్ల రామచందర్ రెడ్డి,కూనమల్ల పృథ్వీరాజ్,రవీందర్ సింగ్ (చిన్న), తనుగుల అంబేడ్కర్, తడుక వినయ్, నేదుర రాజేందర్, రాధారపు అశోక్, నాయిని అశోక్, పొదిల్ల రామచందర్, దుంక దువ్వ రంజిత్, బొద్దిరెడ్డి ప్రతాప్ రెడ్డి,సూత్రపు సరిత,నియోజకవర్గ బిజెపి నాయకులు, సీనియర్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గుడుంబా తరలిస్తు పట్టుబడ్డ ఇద్దరు వ్యక్తులు

## కేసు నమోదు చేసిన పోలీసులు



శాయంపేట, జనవరి 29, మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని కొప్పుల గ్రామానికి ప్రభుత్వ నిషేధిత గుడుంబా( నాటు సారా ) తరలిస్తుండగా గంగిరేణి గూడెం గ్రామానికి చెందిన అజ్మీర రాజు, గుగులోతు రాజు అనే ఇద్దరు వ్యక్తులను పట్టుకొని అరెస్ట్ చేసినట్లు శాయంపేట ఎస్సై జక్కుల వరమేష్ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం మండలంలోని కొప్పుల గ్రామానికి గుడుంబా తరలిస్తున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు తనిఖీలు నిర్వహించగా కొప్పుల గ్రామ శివారులో గంగిరేణిగూడెం గ్రామానికి చెందిన అజ్మీరా రాజు, గుగులోతు రాజులు హీరో హెూండా మోటార్ సైకిల్ పై గుడుంబా తరలిస్తుండగా వారిని పట్టుకొని తనిఖీ చేయాగా రూ,, 50 వేల విలువగల 100లీటర్ల గుడుంబా ( నాటు సారా ) లభించిందని వారి వద్ద నుండి గుడుంబా, బైకును స్వాధీనం చేసుకొని వారిని అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసినట్లు ఎస్సై పరమేష్ తెలిపారు.

## ప్రజా సమస్యల పోరాటానికై సిపిఎం కృషి చేస్తుంది

## డివిజన్ కార్యదర్శి ఉడుగుల లింగన్న



నెల్లికుదురు జనవరి 29 మేజర్ న్యూస్(సూర్య) ప్రజా సమస్యల పోరాటానికై సిపిఐఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ ఎల్లవేళలా కృషి చేస్తుందని తొర్రూరు డివిజన్ కార్యదర్శి ఉడుగుల లింగన్న అన్నారు.బుధవారంమండలంలోశనిగ కుంట తండాలో న్యూ డెమోక్రసీ మండలఎస్ డి ఎల్ సి కార్యదర్శి తొట్టిహరీష్ అధ్యక్షతన ప్రజా సమస్యల పరిష్కారానికిసిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు చలో హైదరాబాద్ కార్యక్రమం కరపత్రాలనుతొర్రూర్ డివిజన్ కార్యదర్శి లింగన్న ఆవిష్కరించారు.అనంతరం వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు420ఆమె రుచి ఒక్కటి కూడా నెరవేర్చని పరిస్థితిఈ ప్రభుత్వాలకు ఏర్పడిందని,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సమస్యలను విస్మరిస్తూ,ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు.అర్హులైన ప్రజలందరికీరైతు భరోసా,ఇందిరమ్మ ఇండ్లు,పెన్షన్లు,రేషన్ కార్డులు,లక్ష ఉద్యోగాల భర్తీచేయాలనిఅన్నారు.ప్రజా సమస్యల పోరాట పరిష్కారానికిచలో హైదరాబాద్ కార్యక్రమానికి అధిక సంఖ్యలో తరలి రావాలని పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలోడివిజన్ నాయకులు నక్క యాకన్న,యుగంధర్, మైబు,సోమల శ్రీను,లక్ష్మణ్,రాములు,బాలాజీ,అమ్మీ తదితరులు పాల్గొన్నారు.

## ఇనుగుర్తి డిప్యూటీ తాహశీల్దార్ ఆకుల రవి బదిలీ

## నూతన డిప్యూటీ తాహశీల్దారుగా తోట శ్రీనాథ్



ఇనుగుర్తి, జనవరి 29, మేజర్ న్యూస్ (సూర్య): ఇనుగుర్తి మండల తాహశీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాహశీల్దారుగా విధులు నిర్వహించిన ఆకుల రవి పరిపాలన బదిలీల్లో భాగంగా మంగళవారం మహబూబాబాద్ రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయానికి బదిలీపై వెళ్లగా ఆస్థానంలో చిన్న గూడూరు డిప్యూటీ తాహశీల్దార్ తోట శ్రీనాథ్ వచ్చే నెల 1వ తారీఖున పదవి బాధ్యతలు స్వీకరించనున్నారు.

## మొగుళ్ళ చెరువులో పక్షులను వేటాడుతున్న వ్యక్తులపై

## చర్యలు తీసుకోవాలని వినతి



శాయంపేట, జనవరి 29, మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని పత్తిపాక గ్రామంలోని మొగుళ్ళ చెరువులో పక్షులను వేటాడుతున్న వ్యక్తులను గుర్తించి వారిపై చర్యలు తీసుకోవాలని బుధవారం జిల్లా అటవీ శాఖ అధికారికి ఓరుగల్లు వైల్డ్ లైఫ్ సొసైటీ అధ్యక్షులు ఇందారం నాగేశ్వరరావు వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వైల్డ్ లైన్ బృందం పత్తిపాక మొగుళ్ళ చెరువును సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పత్తిపాక గ్రామంలోని మొగుళ్ళ చెరువులో ఈ నెల 27న కొంత మంది వ్యక్తులు చెరువు విష గుళికలు చల్లి పక్షులను వేటాడారని వారిని గుర్తించి చట్టపరమైన చర్యలు. తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఓరుగల్లు వైల్డ్ లైఫ్ సొసైటీ కార్యదర్శి చెలుపూరి శ్యామసుందర్ శర్మ, జాయింట్ సెక్రటరీ పిట్టల రవిబాబు,సభ్యులు మారెపల్లి సునీల్ పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ప్రమాద బీమా చేయించుకోవాలి

## ఎస్బిఐ మేనేజర్ రాజేష్



శాయంపేట, జనవరి 29, మేజర్ న్యూస్ సూర్య : భారతీయ స్టేట్ బ్యాంకు కల్పిస్తున్న వ్యక్తిగత ప్రమాద బీమాను ప్రతి ఒక్కరూ చేయించుకోవాలని శాయంపేట భారతీయ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ రాజేష్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. భారతీయ స్టేట్ బ్యాంకు వ్యక్తిగత ప్రమాద బీమా ఏడాదికి రూ.2000ల ప్రీమియంతో రూ.40లక్షల ప్రమాద బీమా కల్పిస్తుందని తెలిపారు. భారతీయ స్టేట్ బ్యాంకులో రూ. 100కు 2లక్షలు మొదలుకొని గరిష్టంగా రూ. 2వేలకు 40లక్షల బీమా పొందవచ్చని ఈ పథకాన్ని ప్రజల్లోకి పెద్ద ఎత్తున తీసుకెళ్లనున్నట్లు తెలిపారు. ఈ పథకానికి 18 ఏళ్ల వయస్సు నుంచి 70ఏళ్ల వయస్సు వరకు బీమా చేయించుకోవచ్చని బీమా ప్రీమియం చెల్లించిన వ్యక్తికి రోడ్డు ప్రమాదం, కరెంట్ షాక్, భూకంపం,పాము,తేలు కాటు మరణాలకు వర్తిస్తుందని తెలిపారు.

# అనుమతులు లేకుండా అక్రమంగా తవ్వకాలు





## మాభూమి మా ఇష్టం మట్టి తీయడానికి మాకు అనుమతులు ఎందుకు

## మట్టిని లారీల సహాయంతో మండలాల దాటింపు

## అన్ని శాఖల అధికారులు అండదండలతోనే తీస్తున్న

## వింత సమాధానం చెప్తున్నా ఓ మహానేత

పరకాల రూరల్ జనవరి 29 మేజర్ న్యూస్: పరకాల మండలం నాగారం గ్రామ శివారు తాటి వనంలో గత నాలుగు రోజుల నుండి ఎలాంటి మైనింగ్ అధికారుల అనుమతులు లేకుండా అక్రమంగా పరిమితికి మించి లోతు మట్టి తీస్తూ మట్టిని మండలాలు దాటిస్తూ ప్రమాదకరంగా గుంతలు ఏర్పడుతున్నాయని 15 సంవత్సరాల క్రితం ఇదే భూమిలో ఆర్ అండ్ బి రోడ్డుకు పోయడానికి అనుమతులు తీసుకొని 10 ఫీట్ల లోతు తీయడం జరిగింది. మళ్లీ ఇప్పుడు అదే గుంతలోనే పది ఫీట్ల లోతు గుంత తీసి అక్రమ మట్టి తరలిస్తూ ఎవరి ప్రాణాలను తీస్తారు. అంటూ గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే నాగారం తాటివనం లో గత నాలుగు రోజులుగా జెసిబి లారీల సహాయంతో ఎలాంటి అధికారుల అనుమతులు లేకుండా అక్రమంగా మట్టి తీసి నడికుడ మండలం నర్సక్క పల్లి గ్రామానికి ఆలయ నిర్మాణానికి తరలించడం జరుగుచున్నది. ఆలయ అభివృద్ధికి తోడ్పడుతున్న అడ్డుకుంటున్నారని మా సొంత భూమిలోనే మట్టి తీస్తున్నాము మాకు ఏ అధికారుల అనుమతులు అవసరం లేదు అవును ఆలయానికి తరలిస్తున్నాము అన్ని శాఖల అధికారుల అండదండలతోనే నాలుగు రోజులుగా మట్టి తరలిస్తున్నాం అని వింత సమాధానం చెప్పడం ఆచార్యానికి గురిచేస్తుంది. గత కొన్ని ఏళ్ల క్రితం మట్టి తీసిన గుంతలోనే మళ్లీ మట్టి తీసి పెద్ద గుంతలుగా ఏర్పాటు చేస్తూ పశువులకు ప్రజలకు ప్రమాదకరంగా మార్చుతున్నారని అధికారుల ఎలాంటి అనుమతులు లేకుండా మట్టి తీసిన సదరు వ్యక్తిపై వాహనాల దారులపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆ గుంతల వలన ప్రజల ప్రాణాలు ప్రమాదానికి గురికాకముందే వెంకటాపురం ఆర్ అండ్ బి రోడ్డు వైపు మరియు తీసిన గుంత చుట్టూ హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని అప్పుడే ప్రమాదాన్ని అరికట్టవచ్చుని పలువురు వాపోతున్నారు..

# మా నాయకుడిని విమర్శించే స్థాయి నీది కాదు.



బి ఆర్ ఎస్ పట్టణ కార్యదర్శి

వెన్నుముద్దుల శ్రీధర్ రెడ్డి

నర్సంపేట, జనవరి 29, మేజర్ న్యూస్ (సూర్య ): నర్సంపేట నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత మా నాయకుడు మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి గారిని విమర్శించే స్థాయి నీదీ కాదు అని కాంగ్రెస్ నాయకులను హెచ్చరించారు బి ఆర్ ఎస్ పట్టణ కార్యదర్శి వెన్నుముద్దుల వెన్నుముద్దల శ్రీధర్ రెడ్డి. ఈ సందర్భంగా మాట్లాడుతూకబ్జాలు , కాంట్రాక్టు,కమిషన్లు,వాటాలు,వసూళ్ళు,అరాచకాలు అల్లర్లు, దందాలు, దౌర్జన్యాలతో నర్సంపేటలో చిల్లారా రాజకీయాలు చేస్తున్నది ఎవ్వారో ప్రజలకు తెలుసు అని అన్నారు.ఫిర్యాదుల కోసం అక్రమ కేసుల కోసం పోలీస్ స్టేషన్లలో కాపలాకాస్తున్నది ఎవరో ప్రజలకు తెలుసు,నర్సంపేటను అభివృద్ధి చేసింది ఎవరో ప్రస్తుతం విధ్వంసం చేస్తున్నది ఎవరో ప్రజలు చూస్తున్నారు అని అన్నారు.100 రోజుల్లో గ్యారెంటీలన్నీ అమలు చేస్తామని చెప్పి 400 రోజులైనా అమలు చేయకపోతే ప్రజల పక్షాన ప్రతిపక్షంగా మాట్లాడటం ప్రజాస్వామిక హక్కు. నర్సంపేట నియోజకవర్గ చరిత్రలో లేని అభివృద్ధిని చేసి చూపించిన దమ్మున్న నాయకుడు మానేత పెద్ది సుదర్శన్ రెడ్డి,నర్సంపేటలో ఎవరు ఊహించని విధంగా మెడికల్ కళాశాల, నర్సింగ్ కళాశాల, జిల్లా హాస్పిటల్ , డయాగ్నిస్టిక్ సెంటర్, డయాలసిస్ సెంటర్, బ్లడ్ బ్యాంక్ పాకాల,రంగయ్య చెరువుకు గోదావరి జలాలు, చెక్ డ్యాములు, బ్రిడ్జిలు రోడ్ లు, హార్టికల్చర్ రీసెర్చ్ సెంటర్, సైనిక్ స్కూల్,ఆడిటోరియం, డివైడర్లు సెంట్రల్ లైటింగ్, వెజిటబుల్ మార్కెట్, సబ్ స్టేషన్లు, వ్యవసాయ సబ్సిడీ యంత్రాలు ,రైతులకు పంట నష్ట పరిహారం, అత్యధిక గురుకుల పాఠశాలను కళాశాలలు ఇలా విద్య వైద్యం,వ్యవసాయం, తాగు,సాగు నీటిలో నర్సంపేట నియోజకవర్గన్ని అభివృద్ధి చేసి చూపించారు మీకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు.గ్రూపులుగా,వర్గాలుగా ఏర్పడి పేదప్రజలను ,చిన్నా పెద్దా వ్యాపార వర్గాలను వేధిస్తూ, అక్రమ కేసులు బనాయిస్తూ సెటిల్మెంట్లకు పాల్పడుతున్నవారికి రాబోయే రోజుల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారు అని అన్నారు.

# బీసీ మహాగర్జనకు మెపా మద్దతు

## ఐక్యతతోనే హక్కులు సాధన

## పులి దేవేందర్ ముదిరాజ్



చెన్నారావుపేట జనవరి 29, మేజర్ న్యూస్ (సూర్య ): అణగారిన వర్గాలకు అధికారం అనే నినాదం తో బీసీ లంత ఏకం కావాలని ఫిబ్రవరి 2 జరిగే బి సి మహా గర్జన సభకు ఎం ఈ పి ఏ (ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ తెలంగాణ) సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని పులి దేవేందర్ తెలిపారు. ఈ సందర్భముగా దేవేందర్ మాట్లాడుతు తరతరాలుగా ఉన్నత సామాజిక వర్గాల చేతిలోనే అధికార పాలన పగ్గాలు ఉండటం చేత బీసీలంతా వెనకకు నెట్టి వేయబడ్డారు. ఇప్పుడు ఏకమయ్యే సమయం ఆసన్నమైంది ఇందులో భాగంగా ఫిబ్రవరి 2వ తేదీన హనుమకొండ లోని కాకతీయ యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానం లో లో జరిగే బీసీ మహా గర్జన సభకు అధికా సంఖ్యలో బి సి లు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

# రైతులు కెపాసిటర్ లు బిగించుకోవాలి.

## మహబూబాబాద్ విద్యుత్ శాఖ డిఇ విజయ్



కురవి జనవరి 29,మేజర్ న్యూస్ (సూర్య ): విద్యుత్ శాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహించే పోలం బాట కార్యక్రమంలో భాగంగా సీరోలు సెక్షన్ పరిధిలోని కురవి మండలం సూధనపల్లి గ్రామం లో పొలంబాట కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి హాజరైన మహబూబాబాద్ విద్యుత్ శాఖ డిఇ పి.విజయ్ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ రైతులందరూ వ్యవసాయ మోటార్ లకు కెపాసిటర్ లు బిగించుకోవాలని కోరారు.కెపాసిటర్ లు బిగించడం వలన మోటార్లు కాలిపోకుండా ఉంటుందని తెలిపారు .. ఇంకా ఎవరైనా రైతులు వ్యవసాయ బావులకు అక్రమ కరెంట్ వాడితే వెంటనే డిడి లు కట్టి సర్వీస్ తీసుకోవాలని లేని యెడల కేసులు అవుతాయని రైతులకు అవగాహన కల్పించారు..అదే విధంగా గృహాలకు ఎర్త్ కనెక్షన్ తప్పనిసరిగా ఉండాలని ఐయస్ఐ వైర్లను మాత్రమే వాడాలని రైతులకు డిఇ విజయ్ తెలిపారు.కార్యక్రమంలో ఎడిఇ రమేష్.సీరోలు విద్యుత్ ఎఇ సునీల్ కుమార్. లైన్ మెన్ వీరన్న తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే గండ్ర



శాయంపేట, జనవరి 29, మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని కొప్పుల గ్రామానికి చెందిన గోలినారాయణ రెడ్డి, కొమరాజు సుధాకర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకున్న భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు బుధవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## చెన్నారావుపేటలో దారుణం.



చెన్నారావుపేట, జనవరి 29.మేజర్ న్యూస్ (సూర్య ):చెన్నరావుపేట మండలం ఈర్య తండాలో భూ తగాదాలతో బావిలో దూకిన ఆత్మహత్యాయత్నం చేసిన గిరిజన మహిళ.అన్నదమ్ముల భూమి తగాదాలో అన్న మాట తమ్ముడు వినకుండా ఇబ్బందులు గుర చేస్తున్నాడని మనస్థాపంతో బావిలో దూకిన అన్న భార్య అజ్మీరా మంగమ్మ.స్థానికుల సహాయంతో మహిళను రక్షించిన ఫైర్ %డ% పోలీస్ సిబ్బంది ఆస్పత్రికి తరలించి విచారణ చేస్తున్న పోలీసులు.

## ఎనుమాముల మార్కెట్ నూతన కమిటీ నియామకం



వరంగల్ ప్రతినిధి జనవరి29 మేజర్ న్యూస్ (సూర్య)వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ నూతన కమిటీని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించింది.వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ గా ఎర్ర ప్రియాంక,వైస్ చైర్మన్ గా బండి జనార్దన్ తో పాటు 18 మంది తో పూర్తి స్థాయి కమిటీని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.మార్కెట్ కమిటీ సభ్యులు గా జి రవి, డి రాంబాబు, చల్లా వాసుదేవ రెడ్డి, గొడుగు భిక్షపతి, నరసింహా నాయక్, ఆకుల రుద్రప్రసాద్, బొడ్డు ప్రదీప్ కుమార్, కత్తి సంపత్, ఎండీ సబీరా, అచ్చ నాగరాజు, దుగ్యాల గోపాల్ రావు, గజ్జెల శ్యామ్ సుందర్,జిల్లా మార్కెటింగ్ అధికారి, ఖిలా వరంగల్ పీఏసీఎస్ చైర్మన్, ఏడీఏ వరంగల్, గ్రేటర్ వరంగల్ మేయర్ లను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కమిటీ కాలపరిమితి రెండేళ్ళు కొనసాగుతోంది అని అధికారికంగా తెలిపారు.

# పేద ప్రజల ఆరోగ్యానికి ఆర్థిక భరోసా.. ముఖ్య మంత్రి సహాయ నిధి

## ఎమ్మెల్యే కడియం శ్రీహరి



ధర్మసాగర్ జనవరి29 (మేజర్ న్యూస్) పేద ప్రజల ఆరోగ్యానికి ఆర్థిక భరోసా ముఖ్యమంత్రి సహాయ నిధి అని స్థానిక ఎమ్మెల్యే, మాజీ ఉప ముఖ్యమంత్రి కడియం అన్నారు.ధర్మసాగర్ మండలం పెద్దపెండ్యాల గ్రామానికి చెందిన ఏ.సుమలత అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం ఎమ్మెల్యే దృష్టికి స్థానిక నాయకులు తీసుకపోవడంతో వారికి ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా మంజూరు అయిన 2లక్షల 50వేల రూపాయల ఎల్ ఓ సి ని హన్మకొండ కనకదుర్గ కాలనిలోని ఎమ్మెల్యే గారి నివాసంలో బాధిత కుటుంబ సభ్యులకు మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తోందని అన్నారు. ఆరోగ్య శ్రీ లో వర్తించని వ్యాధులకు, ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు వైద్యానికి అయ్యే ఖర్చులను రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక సహాయాన్ని బాధితులకు అందిస్తోందని అన్నారు. ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# పదేళ్ల కెసిఆర్ పాలనలో తెలంగాణ యాభై ఏళ్ల వెనక్కి

**-ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ మతిలేని మాటలు**

**-ఆర్ ఎస్ ను ఎర్రగడ్డ ఆసుపత్రి లో చేర్పించాలి**

**-ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే రామ చంద్రు నాయక్**



కురవి జనవరి 29,మేజర్ న్యూస్ (సూర్య ):బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ పదేండ్ల కుటుంబ పాలనతో తెలంగాణ 50 ఏండ్లు వెనక్కిపోయిందని ప్రభుత్వ విప్ రామచంద్రు నాయక్ ఆరోపించారు.కేసీఆర్, కేటీఆర్ వద్ద మార్కులు కొట్టేయడం కోసం ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి పై మతిలేని మాటలు మాట్లాడుతున్నారని ఫైర్ అయ్యారు.ఆర్ఎస్ ప్రవీణ్ ను వెంటనే ఎర్రగడ్డ పిచ్చాసుపత్రిలో చేర్పించాలనిడిమాండ్ చేశారు. కేసీఆర్ కుటుంబానికి జీతగాడిలా మారడంతో ప్రవీణ్ కుమార్ పై ఇప్పటి వరకు జనంలో ఉన్న గౌరవం ఇలాంటి చేష్టలతో పూర్తిగా పోయిందన్నారు.దళిత, గిరిజన, బహుజన హక్కుల కోసం పోరాడుతున్న ప్రవీణ్ కుమార్.. చివరకు ఎంపీ సీటు కోసం బీఆర్ఎస్ లో చేరారని విమర్శించారు. కేసీఆర్ ఫామ్ హౌస్ గోడలు బద్దలు కొడుతానన్న ఆయన ఇప్పుడు అక్కడే ఊడిగం చేస్తున్నరని ఆరోపణలు చేశారు.

# ఎల్కతుర్తి వద్ద రోడ్డు ప్రమాదం



భీమదేవరపల్లి, జనవరి 29(మేజర్ న్యూస్ సూర్య):హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రం సమీపంలో బుధవారం సాయంత్రం రోడ్డు ప్రమాదం జరిగింది. స్థానికుల వివరాల మేరకు ఎల్కతుర్తి మండలం దామెర గ్రామానికి చెందిన పోలు రవి అనే వ్యక్తి తీవ్రంగా గాయపడ్డారు. హుజురాబాద్ నుండి ఎల్కతుర్తి వైపు బైకుపై వస్తుండగా పంది అడ్డురావడంలో కిందపడ్డాడు. 108లో వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు అంబులెన్స్ సిబ్బంది తెలిపారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# కమ్యూనిస్టులను అణిచివేసే దురాలోచనలో బీజేపీ









### అసమానతలు ఉన్నంతకాలం

### కమ్యూనిస్టులకు అంతం లేదు

### సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి

### హనుమకొండలో సిపిఐ భారీ ప్రదర్శన, సభ

హనుమకొండ , జనవరి 29, మేజర్ న్యూస్ సూర్య, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కమ్యూనిస్టులను అంతం చేయాలనే దురాలోచన చేస్తున్నదని ప్రజల పక్షాన నిత్యం పోరాటాలు నిర్వహించే కమ్యూనిస్టులకు అంతం లేదని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి అన్నారు.బుధవారం సిపిఐ వందేళ్ల వార్షికోత్సవాల సందర్భంగా హనుమకొండలోని ఏకశిలా పార్కు నుండి సిపిఐ జిల్లా సమితి ఆద్వర్యంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం కాకతీయ హరిత హెూటల్ లో పార్టీ వందేళ్ల వార్షికోత్సవ సభను నిర్వహించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి అధ్యక్షతన జరిగిన ఈ సభకు చాడ వెంకట్ రెడ్డి, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కల్లపల్లి శ్రీనివాసరావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చాడ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వం నక్సలైట్ల పేరుతో ఎన్కౌంటర్లు చేస్తూ కమ్యూనిస్టులను అంతం చేయాలని చూస్తున్నదని అది బీజేపీ వల్ల కాదని అన్నారు. వందేళ్ల చరిత్ర కలిగిన సిపిఐ పార్టీ అని నక్సలైట్లు మా సహచర సోదరులేనని, వారిని చంపడం దుర్మార్గమైన చర్య అని ఇప్పటికైనా బిజెపి ప్రభుత్వం ఎన్కౌంటర్లను ఆపాలని అన్నారు. మతతత్వ రాజకీయాలతో ప్రజలను రెచ్చగొడితే సహించేది లేదని అన్నారు. దేశంలో అసమానతలు ఉన్నంతకాలం కమ్యూనిస్టులను అంతం చేయలేరన్న విషయాన్ని బీజేపీ గ్రహించాలన్నారు. నిరంతరము ప్రజల మధ్య ఉంటూనే ప్రజా సమస్యలపై సిపిఐ పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తి స్థాయిలో నెరవేర్చాల్సిన అవసరం ఉందన్నారు. మంచి పనులు చేస్తున్న ప్రభుత్వానికి మద్దతు తెలుపుతూనే సమస్యలు పరిష్కరించకుంటే పోరాటాలు, ధర్నాలు నిర్వహించడమే తమ బాధ్యత అన్నారు. సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస్ రావు మాట్లాడుతూ జిల్లాలో అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందాలని అన్నారు. పేదల కాలనీలలో మౌలిక వసతులు, రోడ్లు, కరెంటు, మంచినీళ్లు వచ్చేంతవరకు పోరాట స్ఫూర్తిని కొనసాగించాలని కోరారు. పేదలకు పట్టాలు ఇచ్చే వరకు ఎర్రజెండా మీకు అండగా ఉంటుందని అన్నారు. రాష్ట్రంలో భూ పోరాటం ద్వారా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వేల కుటుంబాలు గుడిసెలు వేసుకొని జీవిస్తున్నారని వారందరికీ పట్టాలు ఇచ్చే అంతవరకు సిపిఐ పార్టీగా అండగా ఉంటామని అన్నారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం 10 ఏళ్లలో ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని అందువల్లనే ప్రజలు మార్పు కోరుకున్నారని, ఈ మార్పు కాంగ్రెస్ కు ఇంకా సరిపోదని ఇంకా మారవలసిన అవసరం ఉందని ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చాలన్నారు. ఇచ్చిన హామీలను ప్రభుత్వం నెరవేర్చకుంటే పోరాటం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి, మాజీ జిల్లా కార్యదర్శి సిరబోయిన కరుణాకర్, రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్, మంద సదాలక్ష్మి,పంజాల రమేష్. జిల్లా సహాయ కార్యదర్శులు తోట బిక్షపతి, మద్దెల ఎల్లేష్, జిల్లా నాయకులు కర్రె లక్ష్మణ్, మునగాల బిక్షపతి, బాషబోయిన సంతోష్, ఉట్కూరి రాములు,నకీర్త ఓదెలు సీనియర్ నాయకులు మోతె లింగారెడ్డి,గోలి రాజిరెడ్డి యేషబోయిన శ్రీనివాస్, జక్కు రాజు గౌడ్, వేల్పుల సారంగపాణి, కొట్టెపాక రవి, మాలోతు శంకర్ నాయక్, కామెర వెంకటరమణ, రాసమల్ల దీనా, బత్తిని సదానందం, నేదునూరి రాజమౌళి, మెట్టు శ్యామ్ సుందర్ రెడ్డి,ప్రణీత్ గౌడ్,వేల్పుల చరణ్. పాల్గొన్నారు.

# ప్రైవేటు స్కూలు బస్సు, మిస్సైతే పిల్లలు డిస్మిస్

### బడి బస్సులు భద్రమేనా...?

### వెనక అద్దం లేక ముసుకుతో బస్సు నడుపుతున్న ఆర్యభట్ట

### స్కూల్ యాజమాన్యం నిర్వాకం

### ప్రైవేటు స్కూళ్ల యాజమాన్యం నిర్లక్ష్యం

### విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం

### పట్టించుకోని అధికారులు



తొర్రూరు :జనవరి 29 మేజర్ న్యూస్ (సూర్య)మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ పట్టణ కేంద్రంలోని ప్రైవేటు పాఠశాలల యజమానులు బస్సుల విషయంలో తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారు. వేలకు వేలు ఫీజులు వసూలు చేస్తున్న వారు విద్యార్థుల భద్రతను మాత్రం గాలికొదిలేస్తున్నారు. ఏటా పాఠశాలలు పునఃప్రారంభమయ్యే సమయానికి వాహనాల అన్ని రకాల భద్రతలు చేయించుకోవాల్సిన వారు ఆ విషయాన్ని అసలు పట్టించుకోవడం లేదు. కొన్ని పాఠశాలల యాజమాన్యం కండిషన్లో లేని పాత బస్సులను రోడ్లపై తిప్పుతూ విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. ఈ విషయంలో స్కూల్ యాజమాన్యం ఉదాసీనంగా వ్యవహరించడం విమర్శలకు తావిస్తోంది. ప్రైవేటు స్కూళ్ల విద్యార్థులు వారి పాఠశాల బస్సుల్లో వచ్చిపోతుంటారు. ఇందుకు ఏడాదికి రూ.8 నుండి10వేల బస్సు ఫీజులు వసూలు చేస్తున్నారు. ప్రైవేటు యాజమాన్యం ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడపడం మూలంగా అటు పిల్లల తల్లిదండ్రులు ఇటు పిల్లలు అభద్రత భావంతో ఆందోళన చెందుతున్నారు. నిబంధనల ప్రకారం పాఠశాలల యాజమాన్యాలు ఏడాదికి ఒకసారి బస్సున్ అన్ని రకాల భద్రతలు చేయించుకోవాల్సి వుంటుంది. ఆతర్వాతనే రోడ్లమీద తిప్పాలి.కానీ తొర్రూరు లోని అర్యబట్ట స్కూల్ బుస్స్ వెనుక భాగంలో ఉండే అందం పగిలి చాలారోజుల గడుస్తున్న కూడా ఇప్పటి వరకు అందం వేయించకుండ ఒక పరుధ కట్టి నడిపిస్తున్నారు.దీనితో పిల్లల తల్లి తండ్రులు, ఎప్పుడు ఏ ప్రమాదం వారి పిల్లలకు వాటిల్లుతుందో అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మా పిల్లలు చిన్న పిల్లలు ఉన్నారు తెలిసి తెలియని వయస్సు వున్న పిల్లలు ను బుస్స్ లో పంపుతున్నాము ఒకవేళ పిల్లలు అడుతు పడుతూ బుస్స్ నుండి బయటకి చూసే క్రమములో బుస్స్ లో నుండి జారీ కిందపడితే మా పిల్లల ప్రాణాలకి బాధ్యులు ఎవరు అని పిల్లల తల్లితండ్రులు తీవ్ర బయందోళనకు గురౌతున్నారు. ఈ విషయంపై జిల్లా విద్య ఉన్నత అధికారులు స్కూల్ యాజమాన్యం పై తగిన చర్యలు తీసుకోని పిల్లలకు భద్రత కల్పించాలని పిల్లల తల్లితండ్రులు కోరారు.

**అధికారుల పర్యవేక్షణ ఎక్కడ...?**

స్కూల్ యాజమాన్యలు డ్రైవర్ ఫిట్నెసను కూడా చూడాల్సి ఉంటుంది. ఈ విషయాన్ని రవాణా శాఖ అధికారులు పెద్దగా పట్టించుకోవడం లేదు. నిబంధనల ప్రకారం డ్రైవర్కు 50 ఏళ్ల పైబడి వయస్సు ఉండకూడదు. కంటిచూపు సరిగా ఉందా, లేదా అనేది పరీక్ష చేయాలి. ఆరునెలలకు ఒకసారి డ్రైవర్కు అన్ని వైద్య పరీక్షలు చేయించాలి. ఆ రిపోర్టులను ఆర్టీఏ అధికారులు చూపించాల్సి ఉంటుంది కానీ అలాంటిదేమీ జరగడం లేదు అని పిల్లల తల్లితండ్రులు చెప్పుకొస్తున్నారు.

**స్కూల్ బస్సులో పాటించాల్సిన జాగ్రత్తలు ఇవీ**

ప్రతి బస్సు వెనుక, ఎడమవైపు విద్యా సంస్థ పేరు, పూర్తి చిరునామా,సెల్ఫోన్ నెంబర్ అందరికీ కనిపించేలా కచ్చితంగా రాయాలి,బస్సుకు అత్యవసర ద్వారం తప్పని సరిగా ఉండాలి, దానిపై ఆ విషయాన్ని స్పష్టంగా రాయాలి,డ్రైవర్కు లైసెన్స్తోపాటు కనీసం ఐదేళ్లు బస్సు నడిపిన అనుభవం ఉండాలి. వయసు 50 సంవత్సరాలకు మించి ఉండకూడదు. ఎప్పటికప్పుడు డ్రైవర్ ఆరోగ్య పరిస్థితిని గమనించాలి,బస్సులో ఒక సహాయకుడికి విధిగా నియమించాలి,బస్సులో ప్రయాణిస్తున్న విద్యార్థుల పూర్తి వివరాలు ఉండాలి,అగ్నిప్రమాద నివారణ పరికరాలు, ఫస్ట్ ఎయిడ్ బాక్స్ ఏర్పాటు చేయాలి,కిటికీలకు అద్దాలను ఏర్పాటు చేయాలి,పరిమితికి మించి విద్యార్థులను ఎక్కించుకోకూడదు.